VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

700860

Free Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ • 28 జూన్ 1961 బుధవారం • [సంచిక 103

అందరికీ నిత్యావసరములు
కామన్ కస్తూరి మాత్రలు
జంబుక
నీరా (సోయర్ లుయిల్) ఉత్తమమైన కేశముల సంరక్షణకు
సిగ్గులకు
కరంజక గోరోజన మాత్రలు
బాలకసు బలికెచన మాత్రలు
సంజీవగూడు పంచపాండ
సాధారణము పరిశుద్ధము
మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా!

కెన్యట్టాను విడుదల చేయాలని కెన్యా భారత కాంగ్రెసు విజ్ఞప్తి

సైగోటి, జూన్ 27

జాతీయోద్యమ నాయకుడు కెన్యట్టాను తక్షణం విడుదల చేయవలసిందని, కెన్యాకు స్వాతంత్ర్యం ఇవ్వవలసిందని కెన్యా భారతకాంగ్రెసు బ్రిటిష్ వలసశాఖా మంత్రికి నిన్న పంపిన కేబుల్‌లో కోరింది.

'1951 నదీజలాల ఒప్పందాన్ని కేంద్రం తిరగతోడరాదు'

గుల్హాతీ కమిషన్ నియామకానికి నిరసన తెలుపుతూ ఆంధ్రావని అంతటా సభలు

ఐక్య ఉద్యమంద్వారా శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను సాధించుకోవాలని తీర్మానాలు

విజయవాడ, జూన్ 26

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీపై 1951 లో జరిగిన అంతర్రాష్ట్రీయఒప్పందాన్నితిరగదోడే ఉద్దేశంతోగుల్హాతికమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించినందుకు వ్యతిరేకంగాఆంధ్రావని అంతటా ఇటీవల నిరసన సభలు జరిగాయి. ఒప్పందాన్ని తిరగదోడరాదనీ, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోరాదనీ, అందుకు ఐక్య ప్రజాఉద్యమం ఉధృతం చేయాలనీ సభల్లో తీర్మానాలు చేయబడ్డాయి.

1951 ఒడంబడికను తిరగదోడు ఉద్దేశముతో కేంద్ర ప్రభుత్వం గుల్హాతీకమిషన్‌ను నియమించినందుకు త్యతిరేకంగా తుని పట్టణంలో "కృష్ణా గోదావరి నదీజలాలపరిరక్షణ సభ" ఈ నెల 25 వ తేదీన జరిగింది. మునిసిపల్ పబ్లిక్ రీడింగు రూములో జరిగిన యీ సమావేశానికి అన్ని రాజకీయ పక్షాల ప్రముఖులు హాజరయ్యారు. సభకు స్వతంత్రపార్టీ అధ్యక్షులు వాడపల్లి శ్రీ కృష్ణంరాజుగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రజా సోషలిస్టుపార్టీ, అధ్యక్షులు అఖిల పక్షకార్యాచరణ సమితి సభ్యులు శ్రీ కాశా జగన్నాథరావుగారు నదీజలాల వివాదంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రులకు చేయ తలపెట్టిన అన్యాయాన్ని వివరించి యావాంధ్రులు కార్యాచరణ సమితిని బలపర్చ కలిసిన విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజాపార్టీ ప్రముఖులు శ్రీ పిట్టల అప్పారావు, నిట్టల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రజల శ్రేయస్సుకు పాటుపడే టట్లు లేదని అన్ని పక్షములవారూ కలిసి ఆంధ్రప్రజల అభ్యున్నతికి కృషి చేయాలనీ అన్నారు. పట్టణ కాంగ్రెస్‌కమిటీ కార్యదర్శి శ్రీ పేడాది సూర్యనారాయణమూర్తిగారు నదీజలాల సమస్యపై అన్ని పక్షాలు కలిసి కృషి చేయాలనీ, విభేదాలు విడనాడాలనీ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జి. వెంకట్రావు, మూరంపల్లి సూరిబాబు గార్లు ఐక్య ప్రజోద్యమం ద్వారానే యీ సమస్య పరిష్కరింపబడుతుందితప్ప రాష్ట్రప్రభుత్వం కలగ అంధ్రులకు న్యాయం సమకూడదన్నారు.

శ్రీయుతులు కొల్లాబత్తులకొండయ్య, శ్రీ రంగనాయకులు, సూర్యనారాయణ, వెంకటరెడ్డి, నాగరాజు, కర్చాల నాగరాజు, బ్రహ్మలింగస్వామి ప్రభృతులు ప్రసంగిస్తూ ఆంధ్రప్రజలకు దాపురించిన యీ ముప్పును ఎదుర్కొనుటలోసమైక్యంగా కృషి చేయడం అవసరమనీ, అఖిలపక్ష కార్యాచరణ సమితికి పూర్తి మద్దతు ప్రకటిస్తామనీ చెప్పారు.

1951 ఒడంబడికలో 25 సంవత్సరాలలోగా ఎట్టి మార్పులు చేయరాదనీ, కేంద్రప్రభుత్వం మాటపైనే యితరులే ప్రారంభించబడిన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమములకు గుర్తిల్లా సంఘముతోనూ, కార్యనిర్వాహకతోనూ, ఎట్టి నిమిత్తం లేకుండా కాంట్రాక్టు సాంకేతిక అనుమతి (మిగతా 2 వ పేజీలో)

పర్మిట్ల ప్రభుత్వం నేటి కాంగ్రెసు ప్రభుత్వంపై రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, జూన్ 25

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నిన్న యిక్కడ ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వాన్ని "పర్మిట్ల" ప్రభుత్వంగా పేర్కొన్నారు. తమ కిష్టమొచ్చినవారికి 'పర్మిట్ల'నుపంజూరుచేస్తూ మనదేశంలో 'పర్మిట్ల సొసైటీ' కొనసాగానికి సృష్టించిన ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఉద్వాసన చెప్పాలని ప్రజలను ఉద్బోధించారాయన.

కాంగ్రెసు ప్రభుత్వ విధానాల మూలంగా వస్తువులను దిగుమతి చేసుకొని అమ్ముకొనే వర్తకులుగానే పర్మిట్లు, లైసెన్సులు ఇప్పించి డబ్బు గడించుకొనే మరో వ్యాపారవర్గం తయారైనదనీ హెచ్చరిక చేశారు.

శ్రీ బి. సి. రాయ్ బహు భాషారాష్ట్ర వింత సూత్రం

కలకత్తా, జూన్ 26

అస్సాంలో భాషా సమస్యపరిష్కారానికై తాను కజార్ సంప్రదాయ పరిషత్‌కు చేసే కొత్త సూత్రమేదీ సూచించలేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి.సి. రాయ్ నేడుచెప్పారు.

శ్రీ రాయ్ పత్రికలవారితో మాట్లాడుతూ, బహుభాషా రాష్ట్రం ఏర్పడ్డం మంచిదని తానిటీవల చేసిన సూచన ఏ ఒక్క రాష్ట్రానికోసం కాదని, అన్ని రాష్ట్రాలకు ఉద్దేశించి చేసినదేనని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో సెకండరీ స్కూళ్ళల్లో ఇంగ్లీషు, హిందీలను, సంస్కృత భాషలను నిర్బంధంగా నేర్చుకోవాల్సిన భాషలుగా ప్రవేశపెట్టడం తాత్కాలిక ఉత్తర్వు జారీ చేయనున్నానని ఆయన చెప్పారు.

ఈ తన సూచన వివరాలను కేంద్ర ముఖ్యమంత్రులతో చర్చించిన తరువాత తుదిసారిగా రూపొందిస్తానని, ఒకవేళ ఆ సూచనకు అందరూ అంగీకరిస్తే, వచ్చే ఎన్నికల తరువాతైనా దాన్ని అమలు జరుపవచ్చునని ఆయన అన్నారు.

కలకత్తా సమీపంలో కాందిశీకులపై కాల్పులు

అయిదుగురి మరణం, 27 మందికి గాయాలు

కలకత్తా, జూన్ 26

ఇక్కడికి అయిదుమైళ్ళదూరంలోవున్న బగ్గోలాశిబిరంలోని కాందిశీకులపై పోలీసులు ముందు బాష్పవాయు ప్రయోగంచేసి ఆ తరువాత కాల్పులు ప్రారంభించిన ఫలితంగా అయిదుగురు వ్యక్తులు చనిపోయారు. వీరిలో ఒకరు కుర్రవాడు 27 మంది గాయపడ్డారు. వీరిలో కొంత మంది పరిస్థితి ప్రమాదంగావుంది.

తమకు మునుపు చెల్లించినట్లుగానే తిరిగి డబ్బురూపంలో భృతిని కల్పించాలన్న కాందిశీకుల డిమాండ్‌ను పురస్కరించుకుని ఆకోర్కెల సాధనకై నిరాహారదీక్ష పూనుతున్న అయిదుగురు కాందిశీకులను తమదీక్ష విరమించవలసిందనీ, లేదా వారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించడానికైనా అంగీకరించి తీరాలనీ ఒత్తిడిచేసేందుకు పోలీసులు శిబిరానికి వెళ్ళారని అధికారులు తెలిపారు.

దానిపై కొంతమంది జనసమూహం పోలీసులనుచుట్టుముట్టారనీ, పోలీసులు సత్యాగ్రహులను దీక్షా స్థలం నుండి తొలగించడానికి ప్రయత్నించగా, పోలీసులపై ప్రజలు రాళ్ళుప్రయోగించారనీ అధికారుల కథనం.

ఆ రాళ్లు కొంతమంది పోలీసులకు తగలగా వారు వెంటనే బాష్పవాయువు ప్రయోగించారని తెలుస్తోంది. తరువాత మరోపారి పోలీసులపై జనం దాడిచేశారనీ, ఇద్దరు కాన్‌స్టేబుల్స్‌ను జనం బలవంతాన కాందిశీకుల శిబిరానికి తుడ్చుకొని పోయారనీ కూడా అధికారులు ఆరోపిస్తున్నారు.

అప్పుడు పోలీసులు జనంపైన కాల్పులు సాగించారనీ, అయినా శిబిరం ఆవరణలోకి వారు వెళ్లకుండా పోయారనీ వార్తలు. కాల్పుల ఫలితంగా అయిదుగురు వ్యక్తులు చనిపోయారనీ, 27 మంది గాయపడ్డారనీ పి. యస్. పి; హిందూమహాసభ, జనసంఘ నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో చెల్లడించారు.

అలాగే బాడియాజిల్లాలోని మూపర్ శిబిరంవద్దనున్న కాందిశీకులపై కూడా ఇదే విధంగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని యిక్కడి కందుకున్నవార్తలు తెల్పుతున్నాయి. శిబిరంలోని 20 మందిని పోలీసులు కొట్లాట జేసుకొట్టి కస్టడీలోకి తీసుకున్నారట.

పైబగ్గోలాశిబిరంవద్ద నేడు 24 పరగణాల జిల్లా మేజిస్ట్రేటు, తదితర ఉన్నతాధికారులూ తిష్ఠవేశారు.

పోలీసుల ఆత్మరక్షణ కోసమూ జనంచేతుల్లో చిక్కుకున్న ఇద్దరు పోలీసుల రక్షణకోసమూ కాల్పులు సాగించారని అధికారులు సమర్థిస్తూ ఒక ప్రకటనచేశారు.

గోవా కమిటీ కార్యకలాపాలు

ప్రధాని నెహ్రూకు శ్రీమతి అరుణ నివేదన

న్యూఢిల్లీ, జూన్ 26

గోవా జాతీయ ఆందోళన కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అరుణఆసఫ్‌అలీ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని దేశవ్యాప్తంగా జరిగిన గోవావిమోచన వారానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు.

ఆ తరువాత శ్రీమతి అరుణ పత్రికలవారితో మాట్లాడుతూ గోవా వారోత్సవం సందర్భంలో జరిపిన సభలు, ఇతర కార్యక్రమాలు, ఉద్యమంపట్ల ప్రజలనుండి వచ్చిన సానుభూతి, సహకారాలు - అన్నింటినీ ప్రధానమంత్రికి తెలియజేశానన్నారు.

గోవా కమిటీ జరుపుతున్న కృషికి శ్రీ నెహ్రూ హర్షం తెలియచ్చారనీ, త్వరలోనే పోర్చుగీసు వారినుత్వంనుండి గోవాను విముక్తి చేయగలరనే ఆశాభావాన్ని తెలియచ్చారనీ ఆమె చెప్పారు.

సంవత్సరాంతంలోగా జర్మనీ శాంతిసంధి

తూర్పుజర్మనీ నాయకులకు క్రుశ్చేవ్, బ్రెజ్నెవ్‌ల సందేశం

మాస్కో, జూన్ 26 సందేశంలో ఇలా ఉంది: "ఈ సంవత్సరాంతంలోగా జర్మనీ శాంతిసంధిపై సంతకాలు జరిగేటట్లు తాము చేయగలిగినదంతా చేస్తామని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, అధ్యక్షుడు బ్రెజ్నెవ్ తూర్పు జర్మనీ నాయకులకు నేడొక సందేశం పంపారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిట్, ప్రధాని ఆటో గ్రోటీవాల్ తదితర నాయకులకు సోవియట్ నాయకులు పంపిన సందేశంలో ఇలా ఉంది: "ఈ సంవత్సరాంతంలోగా జర్మనీ శాంతిసంధిపై సంతకాలు జరిగేటట్లు సోవియట్ యూనియన్ ఇతర శాంతికాముక దేశాలతో కలిసి తాను చేయగలిగినదంతా చేస్తుంది. ఈ శాంతిసంధి ఎన్నడో జరగవలసిఉంది.

జర్మనీ పాక్షాల్యవాదం దురాక్రమణ విధానంనుండి తూర్పు జర్మనీ విడివడి ఉన్నది. యూరప్‌లోని తర్మాన రాజకీయ పరిణామాలలో రష్యా, తూర్పుజర్మనీల స్నేహం ఒక ముఖ్యమైన అంశం.

పశ్చిమ జర్మనీలోనిపైనిరక్షకులు పగ సాధింప గోరేశక్తులు విజృంభిస్తున్న కారణంగా యూరప్‌లోని ప్రజలు మరింత అప్రమత్తులై ఉండవలసిన అవసరం ఉంది.

తమ విజయాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించే ఏ దురాక్రమణదారుడికైనా తిప్పికొట్టడానికి తగినంత శక్తి వంతంగా రష్యా, తదితర సోషలిస్టు దేశాలు ఉన్నాయనిగా ఆ సందేశం హెచ్చరిస్తున్నది.

తెలంగాణా టీచర్ల వేతనాల సమస్య

ఆగస్టు 15 లోగా పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్య

హైదరాబాద్, జూన్ 26

తెలంగాణా ఉపాధ్యాయుల వేతనాల సమస్యను ఆగస్టు 15 లోగా పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్యకు దిగవలసిన పరిస్థితులు ఏర్పడతాయని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ సమితి నేడు హెచ్చరించింది

పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు త్రిందపున్న పాఠశాలల్లో "రాజకీయ" జాయకులు చేసుకుంటున్న అవకతవకలపై సమావేశంవారు చురకలేశారు. ఈ సమస్యపై రాష్ట్రప్రభుత్వం ఒక రౌండ్‌టేబుల్ సభ జరపాలనీ, వివిధ అధికారుల మధ్య సమస్యను తీసుకురావాలనీ, ఉపాధ్యాయులు శిక్షణాచర్యలకు గురిచేయబడకుండా తగు నిర్దిష్టమైన నిబంధనలను రూపొందించాలనీ కోరారు.

వేతనాల కమిటీ సిఫారసుల ప్రకారం నిర్ణయించిన వేతనాలపట్ల రాష్ట్ర సమితివారు అసంతృప్తి వెల్లడించారు. ఆగస్టు 15 లోగా సంతృప్తికరంగా వేతనాలమార్పుచేయకపోతే ఉపాధ్యాయులు ప్రత్యక్ష చర్యకు దిగవలసిఉంటుందని హెచ్చరించారు తీసంవత్సరం హెచ్. ఎస్. సి. లోనూ, బహుశాస్త్ర సాధక పరీక్షలలోనూ చాల తక్కువశాతం ఉత్తీర్ణులైనందుకు సమావేశం వారు ఆందోళన వెలిబుచ్చుతూ ఈ తరగతులకు చెందిన ఉపాధ్యాయుల సదస్సు జరిపి కూలంకషంగా ఈ సమస్యను చర్చించాలని నిర్ణయించారు ప్రభుత్వానికి తమ సిఫారసులు అందజేయాలనీ నిర్ణయించారు.

తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలపట్ల గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్లక్ష్యభావం చూపుతున్నందుకు సమావేశంవారు విచారం వెలిబుచ్చారు.

నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నందుకు రాష్ట్రప్రభుత్వాన్ని అభినందించారు.

కృష్ణ నీటిమట్టం

విజయవాడ, జూన్ 27

కృష్ణానీటిమట్టం	9.0'
పశ్చిమడెల్టా మెయిన్ కాల్వ	16.1'
తూర్పుడెల్టా మెయిన్ కాల్వ	14.5'
బందరుకాల్వ	14.0'
ఏలూరుకాల్వ	12.0'
రైవస్ కాల్వ	12.5'
కుడతకాల్వ	7.9'

కేరళ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానానికి అసెంబ్లీ అనుమతి

చర్చకోసం ఒకరోజు కేటాయింపు

తిరువనంతపురం, జూన్ 27

కేరళలో శ్రీ పట్టంతానుపిళ్లై నాయకత్వానగల మిశ్రమ మంత్రివర్గంపై పి యన్ పి, మాజీసభ్యుడు శ్రీ కె జి జనార్దన్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానానికి నేడు కేరళ శాసనసభ అనుమతి నిచ్చింది.

స్పీకర్ మహమ్మద్ కోయా, కేరళ మంత్రి శ్రీ జాకోబదగర్ పొట్టి గార్లపై అవిశ్వాసతీర్మానానికి నోటీసు యిచ్చారు.

అయితే, సభా నిబంధనల ననుసరించి శాసనసభకు, మంత్రివర్గానికి సమష్టి బాధ్యత గలదనీ, అందులకు మొత్తం మంత్రివర్గంపై లేని అవిశ్వాస తీర్మానం చెల్లనేరదనీ స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

తీర్మానంపై చర్చకు కనీసం రెండు రోజులైనా కేటాయించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాడ్ స్పీకరును కోరారు.

ఇలాంటి తీర్మానాలకు ఒకరోజు కేటాయించడమే సభవారికి అలవాటనీ, అందుకనే తాను అనుసరించబోతున్నానని చెప్పి శ్రీ నంబూద్రిపాడ్ అధ్యర్థనను స్పీకర్ నిరాకరించారు.

ఎజండాలోని తరువాత అంశాన్ని స్పీకర్ తీసుకొనబోతూ వుండగా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. యస్. పండరాధిలాల్ పాయింట్ ఆఫ్ ఆర్డరును లేవదీస్తూ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చించడానికి సభవారు అనుమతించిన తరువాత ఆ తీర్మానంపై చర్చ పూర్తి అయ్యేంతవరకూ మరి ఏ యితర అంశాన్ని చర్చకు తీసుకోకుండా సభవాయిదా పడాలనే సంప్రదాయం కూడా వున్నదన్నారు.

సభానాయకుడు శ్రీ ఆర్. శంకర్ లేచి సభవారు యితర కార్యక్రమాన్ని తీసుకోరాదనే అభ్యంతరం కలదని తాను భావించడం లేదన్నారు.

ఈ విషయంలో ఏదైనా సంప్రదాయం వుండివుంటే దానిని కూడా అనుసరించితీరాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎన్. ఇ. బలరామ్ అన్నారు.

ఈ విషయాన్ని తాను ప్రభుత్వానికి వదలివేయదలచానని స్పీకర్ అన్నారు.

తొలి వార్తలు

తిరువనంతపురం, జూన్ 26

కేరళ మంత్రివర్గంలోని ముగ్గురు పి. యస్. పి. సభ్యులపై శ్రీ పి. జి ఆనాథన్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని చర్చకు తీసుకోవడానికి స్పీకర్ శ్రీ పి. హెచ్. మహమ్మద్ కోయా నిరాకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై, న్యాయశాఖ, రెవిన్యూశాఖలమంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జాకోబదగర్ పొట్టి గార్లపై ఆయన అవిశ్వాసతీర్మానానికి నోటీసు యిచ్చారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం అన్ని జిల్లా పార్టీ కార్యదర్శులకూ క్రింది విజ్ఞప్తి చేస్తోంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గసమావేశం జూలై మూడవవారంలో (18-21 తేదీలు) జరుగుతుంది. ఆ సమావేశంలో బందర్ల సమస్య, ఎన్నికలు, కార్యకర్తలు మొదలగు సమస్యలపై చర్చలు జరుగుతాయి. ఆ సమావేశం నాటికి పై సమస్యలకు సంబంధించిన వివరాలపై మీ కమిటీలలో అభిప్రాయాలను ప్రదేశ్ కార్యాలయానికి పంపగోర్తాము" (వి. వి.)

రూర్కెలా కర్మాగారం:

స్లాబింగ్ మిల్లు చెడిపోవడానికి కారణం

జర్మన్ ఇంజనీర్లచే పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 26

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో చెడిపోయిన స్లాబింగ్ మిల్లును సకాలంలో మరమ్మత్తు చేయకపోతే అసలు మొత్తం కర్మాగారానికే ముప్పువాటిల్ల వచ్చునని నేడిక్కడ అధికారవర్గాల వారు చెపుతున్నారు

స్లాబింగ్ మిల్లు పనిచేయకుండా ఎందుకు ఆగిపోయిందో భారతీయ, పశ్చిమ జర్మనీ ఇంజనీర్లు పరిశోధించుతున్నారు. పశ్చిమ జర్మనీ ఉక్కు నిపుణులను కొంపెరిని అప్పుడే విమానంలో రూర్కెలాకు పంపించారు.

స్లాబింగ్ మిల్లును మరమ్మతు చేయడానికి మూడు నాలుగు వారాలు పట్టవచ్చునని అధికారులు అంచనావేస్తున్నారు.

అయితే స్లాబింగ్ మిల్లు చెడిపోవడం వలన రూర్కెలా ఉక్కు కర్మాగారంలో ప్రస్తుతానికి ఉక్కు కడ్డీల తయారీకి ఎట్టి ఆటంకం తుండబోదని తెలుస్తోంది ఉక్కుకడ్డీల సరఫరాకు ఇప్పటికే ఆర్డర్లు వున్నాయనీ, అయితే స్లాబింగు మిల్లు సరిగ్గాను అవసరమైతే ఉక్కు కడ్డీల ఉత్పత్తిని తగ్గించ వలసివస్తుందనీ అనుకుంటున్నారు. ఆ పరిస్థితుల్లో యిక మొత్తం కార్మాగారమే మూసివేయవలసి వస్తుంది.

స్లాబింగ్ మిల్లు చెడిపోవడం వలన ఎంత నష్టమైనదో బయటపెట్టడానికి అధికారవర్గాలు తెవకాడుతున్నాయి. ఉక్కు కర్మాగారాల్లో ఏ ఒక్క భాగం చెడిపోయినా దాని ప్రభావం యితర భాగాలపై పడితీరుతుంది. స్లాబింగ్ మిల్లుకు బాగా ప్రమాదం జరిగివుంటే దానిని సరిచేయడానికి కొన్ని నెలలు పట్టవచ్చునని అనుకొంటున్నారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ సంజీవరెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 26

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఈ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని మాట్లాడారు. కర్నాటక పరిస్థితులతోపాటు, అనేక సమస్యలను గురించి వీరిద్దరూ మాట్లాడుకున్నారని తెలుస్తోంది.

ఆంధ్రరాష్ట్రంలో ఎన్నికలప్రచారం కోసం శ్రీ సంజీవరెడ్డి జూన్ 28 వ తేదీన బయలుదేరుతున్నారు.

ప్రాచీన కాలమునుండియు అమెరికా అది విశాలమగు పొగాకుపను బ్రహ్మాండ శక్తియొక్క తరగ్రహపాదమని పూజించేవారు వందుగ తిరగను యాండు యుద్ధాలోమనుండు పొగాకు విడ అల్ల బడేది అనాన్నపి కాలమునుండి పొగాకు పొగ్గారిలో దలుదేరేది. సముద్రదేవులో దేవుడు లేకపోయినప్పుడు అది నివాసము పొగాకు తువకలను దానిలో అక్కడక్కడా వదిలేవాడు.

పొగాకు గాథ...2



మంత్రి పి. వి. జి. రాజు ఉత్తర్వుల జారీపై ముఖ్యమంత్రి నిఘా?

హైదరాబాద్, జూన్ 26

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తయారుచేసిన ఉత్తర్వులన్నీ అవి జారీ కాబోయేముందు తన ద్వారానే కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆఫీసు నిబ్బందికి ఒక ఉత్తర్వు జారీ చేశారని నేడిక్కడ అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుసు వచ్చింది.

ఇటీవల శ్రీ పి. వి. జి. రాజు ఆదేశాలు చివరకు కొన్ని మూమాలు ఆమోదపత్రాలు సహితం ముఖ్యమంత్రి ద్వారానే జారీ చేయబడుతున్నాయి. ఫలితంగా పరిస్థితులు విషమిస్తున్నాయని తెలుస్తోంది.

ఇటువంటి చర్య ఇంతకు ముందెన్నడూ జరగనటువంటిదని ఇక్కడ భావిస్తున్నారు. (వి. వి.)

ప్లవనామ సంవత్సర
నిజజ్యేష్ఠ పూర్ణిమ సా॥ 6-7
మూల సా॥ 6-16

విశాలాంధ్ర

బుధవారం 28 6.61

నడుమంత్రపుటాజ్ఞ

తక్షణంచేయవలసిన నిర్ణయాలకు నెలలూ, సంవత్సరాలూ గడిపి ప్రదేశ్ ప్రభుత్వం వందలకొలదీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యను ముందు హెచ్చరిక కూడా లేకుండా తృటి కాలంలో తేల్చివేసింది.

లక్షలకొలది కొలువారుల జీవితాలను నాశనంచేసేది రక్షిత కొలువారి చట్టం రద్దు. ఆ చట్టానికి పునర్జీవం పోయడానికి నెలలతరబడీ కాలయాపనచేసింది ప్రభుత్వం. కాని ఒక్కసారి మొత్తం అన్ని భాగాల్లోనూ ఉత్తీర్ణులైన విద్యార్థులకు తప్ప విడివిడిగా భాగాల్లో ఉత్తీర్ణులైన వారికి వృత్తి కళాశాలల్లో ప్రవేశించే అర్హత లేదన్న అతి దారుణమైన ఆజ్ఞను మాత్రం ప్రభుత్వం గడువైనా యివ్వకుండా అమల్లోకి తేబూను కున్నది.

మార్కు లెక్కువ తెచ్చుకుంటేనూ, క్లాసు తెచ్చుకుంటేనూ తప్పు సామాన్య ఉత్తీర్ణతకు దాదాపు విలువలేకుండాపోయింది అందుకే సామాన్యంగా ఉత్తీర్ణులవుతామనుకున్న విద్యార్థులు కూడా ఈ పోటీలో నెగ్గి, క్లాసు తెచ్చుకొని, వృత్తికళాశాలల్లో సీట్లు సంపాదించుదామన్న ఆపేక్షతో పరీక్షల మధ్యలోనే మానివేయడం, కొన్ని భాగాలకు మాత్రమే హాజరై మానడం యీ మధ్య ఎక్కువగా జరుగుతోంది.

సంవత్సరాల తరబడీ విడివిడిగా భాగాలకు హాజరయ్యే అవకాశాన్ని రద్దుచేయడమే ఒక తప్పు కాగా దాన్ని తక్షణం అమలుజరపడం వందలకొలదీ విద్యార్థులకు ఘోరమైన అపచారం చేయడమే.

అసలు విద్యార్థులకు భాగాల్లో ఉత్తీర్ణులయ్యే అవకాశమివ్వడంలో ఉన్న లోపమేమిటి? ఆ పద్ధతికి ఆచరణలో విలువ లేకుండాచేయడంలో అర్థమేమిటి? సాధ్యమైనంత త్వరలో మరొక ప్రయత్నంచేసి బాగా మార్కులు తెచ్చుకుందామనుకున్నవారూ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు ఏమలేరియాకో, టైఫాయిడ్‌కో గురై ఆ బలహీనత వల్ల పరీక్షకే అందుకోలేని వారు మరోసారి ప్రయివేటుగా హాజరవుతూ ఉత్తీర్ణులవుతున్నారు. వీరందర్నీ ఇప్పుడు మరోసంవత్సరమంతా రెగ్యులర్‌గా క్లాసుల్లో చదివి అన్ని పరీక్షల్నీ ఒకేసారి పూర్తిచేస్తేనేతప్ప వృత్తికళాశాలల్లో ప్రవేశించే అవకాశంలేదని చెప్పడం ఏమి సబబు? అందువలన అయ్యే అదనపు వ్యయానికి ఎన్ని సంసారాలు తట్టుకోగలవు? అమాంతం అర్థర్లు చేయడంతప్ప యీ బాధలన్నిటినీ ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?

ఇప్పుడున్న విశ్వవిద్యాలయ నిబంధనల ననుసరించి ఒకటి, రెండు భాగాల్లో ఉత్తీర్ణులైనవారు ఆ ఫలితాన్ని రద్దు చేసుకొని క్లాసులో ప్రవేశించి చదివే అవకాశం లేనందున, అటువంటి అవకాశం కల్పించడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు సభ్యులు ఆలోచన జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం యిప్పుడు చేసిన నిర్ణయంతోనూ ఆ మార్పు చేయడం చాలా అవసరమూ, సబబూ కూడా. కాని అసలు ప్రభుత్వం చేసిన కొత్త నిబంధనే రద్దుకావాలని వారు కోరడం సముచితంగా వుంటుంది. ఇతర విశ్వవిద్యాలయాల్లో కంటె నిబంధనలూ, నిర్బంధాలూ పెట్టడంలో మన తెలుగుదేశపు విశ్వవిద్యాలయానికు, అందులో ఆంధ్ర విశ్వవిద్యాలయం తీసిపోతేదు. ఒక అడుగు ముందేవున్నది. కాగా ఇదివరకున్న అవకాశాలనే యిప్పుడు ప్రభుత్వం రద్దు చేయడం బొత్తిగా అనుచితం.

ఆలస్యంగానైనా ఇంటర్వ్యూల బాధ తప్పించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హర్షామోదాలు పొందింది మరోవైపు విద్యార్థులూ వారి తలిదండ్రులూ ఎందరో ఆందోళనచెందవలసిన యీ అనుచిత ఆజ్ఞను ఎందుకు వేయడం?

దఫాలువారీగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు కూడా వృత్తికళాశాలల్లో ఇదివరకు వలెనే ప్రవేశం చేయడానికు ప్రభుత్వం అవకాశం కలిగించడం అవసరం ఈ నడమంత్రపుటాజ్ఞను ఉపసంహరించుకోవడం మంచిది. కాగా దాన్ని యీ సంవత్సరానికైనా అమలుపరచకుండా వుండటం ప్రభుత్వానికి కనీసధర్మం.

ప్రపంచ ఉపాధ్యాయుల మహాసభ

జూలై 27 న ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 26

ఢిల్లీలో జూలై 27 నుండి ఆగస్టు 7 వ తేదీవరకూ జరుగబోతున్న ఉపాధ్యాయసంస్థల ప్రపంచసమాఖ్య మహాసభకు దాదాపు 70 దేశాలనుండి సుమారు ఏడువందలమంది ప్రతినిధులు రాగలరని తెలుస్తోంది.

మహాసభకు ఆహ్వానించిన భారత ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ మహాసభకు విదేశాలనుండి, విశాఖ, విశాఖ సాంస్కృతికసంఘం, ఇతర విశాఖ సంస్థలనుండి, ప్రపంచయువజన మహాసభనుండి దాదాపు 200 మంది పరిశీలకులు హాజరు కాగలరని తెలుస్తోంది.

ఈ మహాసభతోపాటు విద్యకు సంబంధించిన ఇతర సభలుకూడా జరుగుతాయి.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మహాసభలో ఆగస్టు 2 వ తేదీన ప్రసంగిస్తారు.

గుల్హాటీ కమిషన్ విచారణాంశాలు

మహారాష్ట్ర ప్రభుత్వవాదనలను పోలి ఉన్నాయని హైద్రాబాద్ సభలో శ్రీవై. వి. కృష్ణారావు వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జూన్ 26

"నదీజలాల సమస్యపై మహారాష్ట్ర ప్రభుత్వం వాదనలు ఏ దృక్కోణంలో ఉన్నాయో గుల్హాటి కమీషన్ విచారణాంశాలు కూడా అదే దృక్కోణంలో ఉన్నాయి, ఇవి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు భంగకరం"అని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావుగారు నిన్న యిక్కడ జరిగిన నదీజలాల దినోత్సవసభలో మాట్లాడుతూ అన్నారు.

అఖిలపక్ష కార్యాచరణ సంఘ పిలుపు ననుసరించి జరిగిన ఈ సభలో ప్రజాపార్టీ, స్వతంత్ర పార్టీ, స్వతంత్ర కార్యసభ్యులు కూడా మాట్లాడారు. (సభగురించి నిన్న క్లుప్తంగా యిచ్చాము. మిగిలిన వివరాలు దిగువ యిస్తున్నాము)

శ్రీ వై. వి. కృష్ణారావుగారు తమ ప్రసంగంలో యిలా అన్నారు:

"1951 లో బొంబాయి ప్రభుత్వం కృష్ణా, గోదావరి నదీజలాల పరిమాణం ప్రసక్తి తెచ్చినప్పుడు అందుకు సంబంధించిన లెక్కల వివరాలు కేంద్ర జలవిద్యుత్ కమీషన్‌కద్దలేవు ఈ విషయంలో తాము ఏమీ చేయలేనివారు అన్నారు. ఇప్పుడు ఏ ప్రాతిపదికపై వరదల నీటి ప్రవాహాన్ని అంచనా కడితారు?

ఇక మైసూరు ప్రభుత్వ వాదనలు చూద్దాం. ఈ వాదనల ప్రకారం తుంగభద్ర ఎగువ కాల్వపని పూర్తిగా వినియోగించు కోడానికి ఆంధ్రకు అవకాశం ఉండదు. శ్రీశైలం వద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుపనికానికి పిలవడం కూడా అర్థరహితం అవుతుంది. ఈ అన్యాయాలకు ఆంధ్ర ప్రజలెక్కడా అంగీకరించరు.

జాతీయ సమైక్యత కాపాడుకు ఒక పక్క కాంగ్రెస్ నాయకులు ఎలుగెత్తి చాటుతున్నారు. కాని విడు రాష్ట్రాలలోని తన ప్రభుత్వాలు ఒక దానితో ఒకటి గుద్దులాడుకోవాలని ఒప్పుకుని, ప్రజల విశ్వాసాన్ని విచ్ఛిన్నంచేస్తున్నారు

ఈ నదీజలాల సమస్యపై జరుగుతున్న అన్యాయ పరిణామాలతో, తోడాటు వివరాలను ప్రభుత్వం ప్రజలకు తెలియజెప్పకుండా పూరుకుంటూంది. ఇది చాలా ప్రమాదాలకు దారితీస్తుంది.

భువనగిరి కాంగ్రెసు మహాసభలో ఈ సమస్యపై సరియైన తీర్మానం చేశారు. ఇది హర్షించదగ్గ విషయం."

రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ బద్దం ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక సంఘం రెండు నాల్కలతో ఈ విషయం మాట్లాడుతున్నదని నిరసించారు. "మధ్యతరగతి ప్రాజెక్టు పోచంపాడును నిర్మాణం సాగించవద్దని ప్రణాళిక సంఘం ఇప్పుడు అభ్యంతరం పెడుతూంది. కాని ప్రాంతీయ సంఘ ప్రతినిధులు ఢిల్లీ వెళ్ళినప్పుడు పోచంపాడు నిర్మాణానికి ఎట్టి అభ్యంతరం లేదనిచెప్పారు" అని అన్నారు

గుల్హాటి కమిషన్‌తో సహకరించడానికి ఆంధ్రప్రభుత్వం అంగీకరించడం కాంగ్రెసు సభ్యులకు ఏకపక్షంగా చేసిన తీర్మానానికి విరుద్ధమని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గోకులచ్చన్న ఆక్షేపించారు.

కాంగ్రెసు సభ్యత్వం కలిగిన శ్రీ బావిలాల్ గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ఆంధ్రలో అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం కేంద్ర కాంగ్రెస్ నాయకత్వాన్ని కాదని ఈ నదీజలాల విషయంలో వ్యవహరించగలదా? అని అనుమానం వెలిబుచ్చారు.

"1951 లో జరిగిన ఒప్పందాన్ని త్రోసి రాజని కొన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు అవగల్గినప్పుడు పటేల్, ఎన్.టి.రామారావు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మొదలైన ఆంధ్ర రాష్ట్రాలు ఎందుకు అంగీకరించిన సూత్రాలను కాని మనం కాదంటే అన్యాయం జరుగుతుందని ఏం జరుగుతుంది?" అని ప్రశ్నించారు.

శ్రీ గుల్హాటి ఈ విషయంలో తీసుకుంటున్న వైఖరి చాలా అసందర్భంగా ఉంది. హైద్రాబాద్‌లో 1951 లెక్కల వివరాలను కలిపించవలసినప్రయత్నం లేదని చెబితిరాయి కెళ్లి గుల్హాటి సైటు ఫిగర్ యిచ్చారు. 1951 ఒప్పందాన్ని కూడా పరిశీలన చేయాలని అన్నారు విజయవాడవచ్చినప్పుడు కృష్ణా నదీ జలాలకు సంబంధించిన అన్ని వివరాలు యిస్తామని అన్నారు. ఇదిచాలా అసంబద్ధంగా ఉంది" అని శ్రీ వావిలాల అన్నారు.

ప్రజాపార్టీ నాయకులు శ్రీ పెద్దిరెడ్డి విశ్వాసాధంగాను మాట్లాడుతూ నదీజలాల పరిమాణాన్ని జలశాస్త్ర పద్ధతి ననుసరించి 1894 నుండీ సేకరించుకున్నారని, ఇప్పుడు దాన్ని తిరగదోడవలసిన అవసరం ఏమీ లేదని అన్నారు

ఆంధ్రప్రజలు ఈ సమస్యపై ఎంత ఆందోళన పడుతున్నారో శ్రీ పెద్దిరెడ్డి స్వయంగా కదిపుకోవాలని శ్రీ పెద్దిరెడ్డి అన్నారు.

నదీజలాలు

(1వ పేజీ తరువాయి)

సమితి యిచ్చినవలెనని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ పథకాన్నిచ్చినందింది. కేంద్ర ప్రభుత్వ అనుమతికి నిరీక్షించకుండా కాలయాపన చేయకు శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమములను దురుసుగా కొనసాగించవలదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పథకంలో తీర్మానంలో కోరింది. పిట్టల అప్పారావుగారి అభినందనలతో సభ ముగిసింది.

తెనాలిలో

అఖిలపక్ష సమితి ఆదేశానుసారం ఈ రోజున తెనాలిలో శ్రీ పర్యాసారాయణ టాకీస్‌లో నదీజలాలదినోత్సవంజరిగింది. సభకు శ్రీ యల్. వి. పి. ఆర్. వీర శేఖర్ శర్మగారు అధ్యక్షత వహించారు. "విశాలాంధ్ర" సంపాదకులు శ్రీ కొత్త కడ్డ రాజగోపాలరావుగారు మాట్లాడుతూ ఈ సమస్య ఏ ఒక్కపార్టీ సమస్యకాదనీ ఆంధ్ర ప్రజలు విశ్వ ఆంధ్రోద్యమాన్నా 1951 ఒప్పందాన్ని మార్చకుండా చేసుకోవలసి ఉన్నదనీ, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు ఇప్పుడు దానిని మార్చాలనటం సరైనది కాదని వివరించారు.

గుల్హాటి కమీషను పని ఏర్పడకపోకముందే దీనిని వ్యతిరేకించి మనకు న్యాయంగా రావలసిన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం ఆగకుండా విశ్వ ఆందోళన చేయవలసి వున్నదనికూడా ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యదర్శి డాక్టరు ప్రకాశ చంద్రశేఖరపతి గారు అఖిల పక్ష కార్యాచరణ సమితి ఏర్పాటు చేసుకుడం, దాని అవసరాన్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షులు శ్రీ కాళూరి యజ్ఞనారాయణ సుబారావు మైసూరు ప్రభుత్వాల వాదనలు వారిలోర్లలఎలాన్యాయపరిధ్వమవికరంగా చెప్పారు. పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ పెట్టా పాండురంగారావుగారు మాట్లాడుతూ అసలు ఈ కమిషన్ను కేంద్ర ప్రభుత్వము ఉపసంహరించుకోవలసి యుమించిందనీ దక్షిణాదిలో ఉత్తరాదిలో కేంద్రప్రభుత్వం ఒక వివక్ష చూపుతుందని ఆయన అన్నారు.

1951 ఒడంబడికకు అన్ని ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము ఆమోదించి ఉండగా దానిని తిరగదోడు ఉద్దేశముతో గుల్హాటి కమీషన్‌ను నియమించారన్నారు, శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులను నిలుపుదల చేయకలేకపోవటాన్ని తీవ్రముగా నిరసించుతూ సభ తీర్మానించింది.

దంపూరు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దంపూరులో ఈనెల 25 వ తేదీ రాత్రి 8 గంటలకు తురకపల్లి కోటయ్యగారి అధ్యక్షతన రైతుసంఘ కార్యకర్తలు ఇతర ముఖ్యులు సుమారు 25 మంది సమావేశమైనారు. శ్రీ సుంకర చెన్నయ్య కృష్ణా-గోదావరి నదీజలాల సమస్యపై మన ఆంధ్రప్రజలే కలంగుతున్న నష్టమును వివరించారు. 1951 ఒప్పందమును మార్చరాదనీ, శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులు నిర్మాణం త్వరలో ప్రారంభించాలనీ ప్రజలంతా తమ అభిప్రాయమును ప్రభుత్వమునకు తీవ్రముగా తెలియపరచవలయునని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షులు శ్రీ కాళూరి యజ్ఞనారాయణ సుబారావు మైసూరు ప్రభుత్వాల వాదనలు వారిలోర్లలఎలాన్యాయపరిధ్వమవికరంగా చెప్పారు. పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ పెట్టా పాండురంగారావుగారు మాట్లాడుతూ అసలు ఈ కమిషన్ను కేంద్ర ప్రభుత్వము ఉపసంహరించుకోవలసి యుమించిందనీ దక్షిణాదిలో ఉత్తరాదిలో కేంద్రప్రభుత్వం ఒక వివక్ష చూపుతుందని ఆయన అన్నారు.

పత్రికా పరిశ్రమలో సంక్షోభ పరిస్థితి

'సకాల్' ప్రధాన సంపాదకుని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 26

మనదేశంలో పత్రికా పరిశ్రమ నేడు సంక్షోభంలో పడిందనీ, ఈ ముఖ్యమైన జాతీయ పరిశ్రమను నిర్వహించుతున్నవారంతా ఏకమై సంక్షోభాన్ని నివారించడానికి కృషి చేయకపోతే మూసివేసే మైదని "సకాల్" దినపత్రిక ప్రధాన సంపాదకుడు డాక్టర్ యస్. పి. పరులేకర్ హెచ్చరిక చేశారు

ఇండియన్, ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీ 22 వ వార్షిక సమావేశంలో డాక్టర్ పరులేకర్ అధ్యక్షోపన్యాసమిస్తూ ఈ హెచ్చరిక నిచ్చారు.

భారతదేశంలోని పత్రికాపరిశ్రమకు రెండు వైపులనుండి ప్రమాదం ఏర్పడిందని ఆయన చెప్పారు. ఒకటి కెలుపలనుండి కంట్రోలు. రెండు; లోపలవున్న పోటీ. దేశంలో స్వతంత్రంగా న్యాయంగా పత్రికలను నడపాలంటే ఈ రెండు ప్రమాదాలను ఎదుర్కొనవలసి వున్నదని ఆయన అన్నారు.

వార్తా పత్రికలకు న్యూస్‌ప్రింటు సరఫరాపైగల కంట్రోలును ఆయన ప్రత్యేకంగా ప్రతినిధుల దృష్టికి తీసుకొనివచ్చారు. న్యూస్‌ప్రింటు తగినంతగా సరఫరాకాకపోవడం మన పత్రికా పరిశ్రమ భవిష్యత్తుకు ఎంతగానో అవసరమన్నారు.

మన జాతీయ అవసరాల దృష్ట్యా పేటికి ప్రాధాన్యత యివ్వాలో నిర్ణయిస్తేఆహారం తరువాత న్యూస్‌ప్రింటుకే యివ్వవలసివస్తుందని శ్రీ పరులేకర్ అన్నారు.

ప్రెస్ కమిషన్ నివేదికను గురించి ఆయన ప్రస్తావించి ఆ నివేదిక తయారైన తరువాత చాలా పరిణామాలు జరిగాయనీ, అందువల్ల ఒక కొత్త నివేదిక తయారుకావడం అవసరమనీ ఆయన అన్నారు.

చిన్న, మధ్యతరగతి స్వతంత్ర పత్రికలు తగినంత పెట్టుబడులు లేక చాలా బాధపడుతున్నాయనీ, ఇది నివారణకి పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరం కావున్నదనీ ఆయన అన్నారు.

"ప్రెస్ కమిషన్ నివేదికను గురించి ఆయన ప్రస్తావించి ఆ నివేదిక తయారైన తరువాత చాలా పరిణామాలు జరిగాయనీ, అందువల్ల ఒక కొత్త నివేదిక తయారుకావడం అవసరమనీ ఆయన అన్నారు.

చిన్న, మధ్యతరగతి స్వతంత్ర పత్రికలు తగినంత పెట్టుబడులు లేక చాలా బాధపడుతున్నాయనీ, ఇది నివారణకి పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరం కావున్నదనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రకటనలు పత్రికలకు ఆదాయానికి ముఖ్యమైనవనీ, ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వడంలో పక్షపాతం చూపకూడదనీ ఆయన అన్నారు.

పత్రికా పరిశ్రమలో కార్మికులకు సంక్షేమ చర్యలు చేపట్టడం అవసరమనీ ఆయన అన్నారు.

పత్రికా పరిశ్రమలో కార్మికులకు సంక్షేమ చర్యలు చేపట్టడం అవసరమనీ ఆయన అన్నారు.

త్వరలో హోమర్షల్డ్ ఢిల్లీ సందర్శన

విశాఖ, జూన్ 26

కాకినాడలో జూలై 10వ ప్రారంభ మయ్యే విశాఖ, ఆర్థిక సాంఘిక సమితి సమావేశానికి హాజరై వచ్చిన తరువాత విద్యార్థి నాయకుడు హోమర్షల్డ్ నేడు ప్రకటించారు.

న్యూఢిల్లీకి వెడుతూ వెయిటింగ్ రూంలో సందర్శించగలవని ఆయన చెప్పారు.

హోమర్షల్డు న్యూఢిల్లీకి ఆగస్టులో రావడం సంతోషకరమని తెలుస్తున్నది. విశాఖ పెట్రోలియం పూర్తి కర్మాగారం పైన, కాంగోలో భారత సేనల భవిష్యత్తుపైన, ఇతర ప్రపంచ సమస్యలపైన శ్రీ నెహ్రూతో అభిప్రాయాలను హోమర్షల్డ్ తెలపను కోగలరని పరిశీలకులు అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న విద్యార్థి సంఘాలు రాజీద్వారాను, హామీరుగ్యం ద్వారాను పరిష్కారం కావాలనే ఆశను హోమర్షల్డ్ తెలియచ్చారు. కమ్యూనిస్టు ఇకనైనా ఇంకా పరిశీలించనిదే కాక వ్యాఖ్యానంగాని, తీర్పుగాని చెప్పలేనని ఆయన అన్నారు.

ప్రాన్సు, ఆల్జీరియా కాల్పుల విరమణ ప్రభుత్వాలమధ్య శాంతి సంప్రదింపులు పునః ప్రారంభంకావలసిన విద్యార్థుల్ని హోమర్షల్డ్ వ్యక్తంచేశారు.

నీలకంఠం విజేతలకు స్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 27

31,640 అడుగుల ఎత్తుగల నీలకంఠం పర్వత శిఖరాన్ని అధిరోహించడంలో విజయంపొందినభారతీయ బృందానికి నేడుదయం ఇక్కడ గొప్ప స్వాగతం లభించింది.

తర్వాతకోలాటుల బృందానికి స్వాగతమివ్వడానికిఢిల్లీ రేస్ట్రేషన్ కేంద్రం చాలమంది ప్రముఖులతో వచ్చారు.

ఈ బృందంలో కెప్టెన్ కపేంద్ర కపూర్ (నాయకుడు) ఎ. కె. చాదారి, ఎ. కె. ఎస్. గ్రేవిర్, కెప్టెన్ ముఖర్జీ, ఓ. పి. శర్మ, డాక్టర్ ఆర్. పి. శర్మ ఉన్నారు.

వెనిజులా తిరుగుబాటు వైఫల్యం

కారకాస్, జూన్ 26

కాస్సిలోలో తిరుగుబాటు సైనికులు ఆక్రమించుకొన్న కారకాసులను ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న సైన్యాలు తిరిగి కైవసం చేసుకున్నాయని వెనిజులా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

తిరుగుబాటు కాయకులను నిర్బంధించబడినట్లు, తిరుగుబాటువార్తలను బందీగా చిక్కిన రాష్ట్ర గవర్నరు విడిచిపెడబడినట్లు ప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

కరాచీ విమానంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాత్రాన్ని తాము అంగీకరించలేమని అఖిల అస్సాం కరాచీ భాషా సమితి తీర్మానించింది.

బెంగుళూరుకు గుల్హాటి రాక

బెంగుళూరు, జూన్ 26

కృష్ణా-గోదావరి నదీజలాల వివాద సమస్యపై విచారణ జరపవలసిందిగా కేంద్రం నియమించిన కమిషన్ అధ్యక్షులు శ్రీ గుల్హాటి నేడిక్కడికి వచ్చారు. ఈయనతోపాటు కమిషన్ సభ్యులైన శ్రీ కైక్, ఆర్. పి. హూజ్‌లు కూడా వచ్చారు.

ఈ సందర్భంలో శ్రీ గుల్హాటి పత్రికలవారితో మాట్లాడుతూ, సమస్యపై తుదినిర్ణయానికి వచ్చేందుకు వీలుగా తాము లభించిన సమాచారాన్నంతటినీ సేకరించుకున్నామని చెప్పారు. తాము త్వరలోనే కృష్ణా, గోదావరీ లోయల్లో ప్రాంతాలను సందర్శించ నున్నామని చెప్పారు. బహుశా వచ్చే నవంబర్ నాటికి కమిషన్ నివేదిక సిద్ధం కావచ్చునన్నారు.

కమిషన్ సభ్యులు మైసూరు ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రులను కలుసుకుంటారు. కమిషన్ సభ్యులు జూన్ 30 వ బెంగుళూరు నుండి ఢిల్లీకి వెళ్తారు.

అమలాపురం

కొల్లూరిపాలెం సత్రంలో 25వ తేదీన అమలాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ (కాంగ్రెసు) శ్రీ రమణం రామచంద్రరావుగారి అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి తాలూకా రైతుసంఘం, కమ్యూనిస్టు, కాంగ్రెసు, జనసంఘ ప్రతినిధులు గోష్టి సంవాదకులు, తదితర పురప్రముఖులు హాజరయ్యారు.

సమావేశంలో తాలూకా రైతు సంఘం తరపున అధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి అనంతరావుగారు, శ్రీ వాడాడి సూర్యనారాయణ (జనసంఘం) శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి (తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) శ్రీ కుమ్మదివెల వెంకటకృష్ణారావు (గోష్టిసంవాదకులు) 1951 ఒప్పందం మార్చరాదని, అలా మార్చు లేడ సంగీ, ఆంధ్ర దేశము వారికి యావజ్జీవితకు ఆహారంకొరకు యోచుకుంటుందని, యీ విషయం యావత్భారతం దృష్టిలో వుంచుకోవాలని కోరారు. న్యాయశాస్త్రరీత్యా నీరుమళ్లు త్రాగటానికి, సేద్యానికి అటు తర్వాత విద్యుచ్ఛక్తికి వినియోగించబడాలన్న, అటు తరువాత పరిశ్రమలలో 51 ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రాలలో సంప్రదించి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు కట్టుకోవాలని, కాని కోయినా ప్రాజెక్టు ఎవరితోనూ సంప్రదించకుండా కట్టి కర్ణాటకాన్ని అతిక్రమించి ఎక్కువనీరు ఉపయోగిస్తున్నారని వివరించారు.

రోజమండ్రి

స్థానిక శ్రద్ధాంజలిఘాట్‌లో ప్రజాపార్టీ నాయకులు శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు ఎమ్. ఎల్. ఎ. గారి అధ్యక్షతన సమస్యపై అన్ని రాజకీయ పార్టీలతో బహిరంగసభ జరిగింది.

1951 ఒప్పందాన్ని తిరగదోడదానికి, గుల్హాటి కమీషన్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వాన్ని విచారిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యపట్ల వహిస్తున్న వైఖరికి నిరసన తెలియజేస్తూ, ఆంధ్ర ప్రజానీకానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపటంలో పార్టీ విభేదాలు విస్మరించి విశ్వాసంతో బలమైన పుష్కలమైన నిర్మాణాన్ని కోరుతూ, జరుగుతున్న కుట్రను భగ్నం చేయుటలో ఆంధ్రులు వెనుకాడరని అంటూ, పత్రికల ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ నదీ జలాల కార్యాచరణసమితి ఆదేశానుసారం నదీజలాల దినోత్సవసందర్భంలో ఈసభ ఏర్పాటు చేయబడింది.

సభలో శ్రీ రుద్రరాజు, కెప్టెన్ కాకరాజు. (జనసంఘం), బుద్ధవరపు సూర్యనారాయణ (పి. యస్. పి.), యం. బి. బి. యస్. శర్మ, స్వతంత్ర పార్టీ, జి. యస్. బాలాజీరావు (కమ్యూనిస్టు), పాతూరి వెంకటేశ్వరరావు, శ్రీ పాదపట్టాభి, జి కాశన్న, వి. ఎస్. ఎస్. వెంకట్రాయయ్యగార్లు ఉపన్యసించారు.

గూడూరు

గూడూరుపట్టణంలో జూన్ 25 వ తేదీ రాత్రి 7 గంటలకు ధర్మరాజుల స్వామివారిదేవాలయం యెదుట శ్రీ మూరం రెడ్డి రమణారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

స్థానిక, కమ్యూనిస్టు పార్టీ, జనసంఘం, స్వతంత్రపార్టీ నాయకులపై సభను ఏర్పాటు చేశారు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు వెంటనే అనుమతివ్వాలని సభ తీర్మానించింది.

నదీజలాల దినం: కన్వీనర్ కృతజ్ఞత

విజయవాడ, జూన్ 26

కృష్ణా - గోదావరీ నదీజలాల వివాదంలో కేంద్ర ప్రభుత్వం తల పెట్టిన అన్యాయాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష నదీజలాల కార్యాచరణ సంఘం తీర్మానానుసారం ఆదివారం నాడు సభలు జరిపి, తీర్మానాలు చేసినందువలనూ, కృతజ్ఞత తెలపుతూ కార్యాచరణ సంఘం సమావేశకర్త శ్రీ ప్రకాశచంద్ర కేతపతి గారు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెసువారి అబద్ధ ప్రచారం

శ్రీ అట్లూరి శ్రీ మన్నారాయణ ఖండన

ఆత్కూరు, జూలై 27

కృష్ణాజిల్లా గన్నవరం బ్లాక్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శిగా సభ్యులైన శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నేను కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా యిచ్చి గన్నవరం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు తప్పుడు కొంతమంది కాంగ్రెసు వాదులు ప్రచారం మొదలు పెట్టారు.

ఇరవైఐదు సంవత్సరాల రాజకీయ జీవితమున్న నన్ను అప్రతిష్టపాలు చేయడానికీ, కమ్యూనిస్టు శిబిరాన్ని దెబ్బతీయడానికీ ఈ ప్రచారం ఉద్దేశించబడింది. ఈ ప్రచారం యీ నియోజకవర్గంలో నాకు జనాదరణ పెరుగుతున్నదేకాని దీనిలో యథార్థం ఏమీ లేదు. ఇట్టి ప్రచారం ఎవరూ నమ్మవద్దని కోరుతున్నాను."

ఓటర్ల లిస్టుల సవరణ

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూన్ 26

"కృష్ణాజిల్లాలో ఓటర్లలిస్టుల సవరణ సందర్భంలో ఇప్పటికి 5 ప్రాంతాల ఓటర్ల ప్రాథమికజాబితాలు జూలై 1వ తేదీన ప్రకటింపబడతాయి. జూలై 31 లోగా అభ్యర్థనలు, అభ్యంతరాలు పెట్టవలసి వుంటుంది. ఈ అభ్యర్థనలు, అభ్యంతరాల పరిశీలన ఆగస్టు 10 నుండి 31 లోగా జరుగుతుంది. కాన కార్యకర్తలంతా కదలి తమ తమ ప్రాంతాలలో ఓటర్ల లిస్టులు పరిపూర్ణంగా పుంజేటట్లు కృషిచేయవలసివస్తుంది" అని కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులు గారు ఒక ప్రకటన చేశారు.

మార్షల్ టిటో అస్వస్థత

బెల్‌గ్రేడ్, జూన్ 26

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోకి జబ్బు చేసిందని బెల్‌గ్రేడ్ అధికారప్రకటన తెలుపబడింది. టిటోకు తీవ్రమయిన జ్వరంతో అయన బాధపడుతున్నారని ఈ ప్రకటనలో వివరించారు.

అయన దండం దికకుండా, వైద్యుల అజమాయిషీలో ఉండటం, అత్యవసరమని వైద్యులు ప్రకటించారు.

ప్రదేశ్ సిబ్బంది సమితి

ముఖ్యమంత్రిచే జూలై 29న ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 26

ఎన్. జి. వో.ల, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఆంధ్రప్రదేశ్ సిబ్బంది సమితికి ముఖ్యమంత్రి జ

అమెరికా-ఫ్రాన్సు పథకానికి చైనా నిరాకరణ: జెనీవా చర్చలు తిరిగి ప్రారంభం

జెనీవా, జూన్ 26

లావోస్ తాటస్థ్యం గురించీ, లావోస్ యుద్ధవిరమణ తనిఖీ సంఘం బాధ్యతలు, హక్కులను గురించీ, అమెరికా, ఫ్రెంచి ప్రతినిధులు కలిసి తయారుచేసిన పథకాన్ని నేడు జెనీవా సమావేశంలో చైనా విదేశాంగ మంత్రి చెన్-యీ నిరాకరించారు.

లావోస్ సమస్యపై 14 దేశాల సమావేశం జెనీవాలో మూడు రోజుల క్రితమే తిరిగి ప్రారంభమైంది. నేటికిది 23 వ సమావేశం. నేటి సమావేశానికి సోవియట్ విదేశాంగ ఉపమంత్రి పుష్కిన్ అధ్యక్షత వహించారు.

సమావేశంలో చర్చలకు ప్రాతిపదికగా అమెరికా, ఫ్రెంచి ప్రతినిధులు కలిసి ప్రతిపాదించిన పథకాన్ని నిరాకరిస్తూ చెన్-యీ ఇలా అన్నారు:

"లావోస్ అంతర్యుద్ధం ఆ దేశానికి చెందిన అంతరంగిక సమస్య. రెండు దేశాలకు మధ్య జరిగే యుద్ధవిరమణ తనిఖీ విషయంలో పరస్పరం నిబంధనలను ఒక దేశపు అంతరంగిక సమస్య అయిన అంతర్యుద్ధానికి గుడ్డిగా అన్వయింపజేయడం ఎంతమాత్రమూ సహించరాని విషయం.

యుద్ధ జ్వాలల ప్రమాదం

లావోస్‌పై అంతర్జాతీయ ఘర్షణల్ని అణచలేకపోతే, అది యుద్ధజ్వాలలను తిరిగి రగుల్కొల్పే ముప్పే అవుతుంది.

"ఒక దేశం, తనంతటతాను శాంతి, తటస్థవిధానాలను అనుసరిస్తున్నప్పుడు, దానిపై అంతర్జాతీయ అజమాయిషీ అవసరం లేదని, సమావేశంలోని ప్రతినిధులందరూ అంగీకరించినట్లు కనబడుతోంది.

అయినప్పటికీ, లావోస్ సమస్య ప్రత్యేక సమస్యనీ, దాని విషయంలో అంతర్జాతీయ అజమాయిషీ అవసరమనీ కొన్ని దేశాలవారు వాదిస్తున్నారు.

"అంటే-లావోస్ తాటస్థ్యానికి ఒక అంతర్జాతీయ అజమాయిషీ సంఘం రక్షణ అవసరమౌతోంది వీరి దృక్పథం.

"ఈ రక్షణ సిద్ధాంతం కొత్తదేమీ కాదు. పశ్చిమ యూరప్, అమెరికా పారిశ్రామికవాద దేశాలు, ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలను ఈ విధంగా 'రక్షిస్తూనే' వచ్చాయి. ఇలాంటి 'అమెరికా కోక్యానికి ఇప్పుడు లావోస్‌ను బలిచేయాలను కుంటున్నాయి.

"ఒక ఇంటిలో ఒక వస్తువుపోతే, అదెలా పోయిందనే విషయం ఆలోచించకుండా, అందులోపడగదులలో నలో అన్నిగదుల్లోనూ పోలీసుశాఖలను పెట్టడంలాంటిదే ఇది. శాంతిసేనలతో ఆ ఇంటిని ఆక్రమించుకొనే ప్రయత్నం తప్ప అది మరొకటి కాదనే దీ స్పష్టమే.

"లావోస్ స్వాతంత్ర్యాన్నీ, తాటస్థ్యాన్నీ గౌరవించాలనుకుంటే నిర్దిష్టమైన మరతులతో ఒక అంతర్జాతీయ ఒడంబడిక చేసుకోవడమూ, ఆగ్నేయాసియా సైనిక కూటమిని రద్దు చేయడమూ, లావోస్ అంతరంగిక వ్యవహారాల్లో ఎలాంటి జోక్యమూ కలిగించుకోమ అని అమెరికానుండీ, దాని అనుచర దేశాలనుండీ ఖచ్చితమైన హామీలు పొందడమూ అత్యవసరం.

"జూరిక్‌లో లావోస్ నాయకులు ముగ్గురూ కుదుర్చుకున్న ఒప్పందం, జెనీవాలోని ఈ 14 దేశాల సమావేశములో కూడా ఒప్పందం కుదరడానికి అవకాశాలు కల్పిస్తుంది.

"ఎలాంటి సైనికకూటమి రక్షణలూ లావోస్‌కి అవసరం లేదని ముగ్గురు నాయకులూ జూన్ 22 వ తేదీన ఏకగ్రీవంగా ప్రకటించారు. కాని, ఆగ్నేయాసియా కూటమికి చెందిన ప్రభుత్వాలు తమ లోకాముచేసుకొన్న ఏర్పాటులలో ఈ సంయుక్త ప్రకటన ఎటువంటి మార్పులూ కలిగించదని, అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ అదే రోజున తన పత్రికా గోష్ఠిలో అన్నారు.

"అంటే అర్థం-లావోస్ నాయకులు ఎటువంటి నిర్ణయాలు చేసుకున్నప్పటికీ, ఇక్కడ మన ఈ సమావేశం లో ఎలాంటి నిర్ణయాలు జరిగినప్పటికీకూడా లావోస్‌ని ఆగ్నేయాసియా కూటమి రక్షిత ప్రాంతంగానే పరిగణించడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించుకుందన్న మాట.

"లావోస్ తాటస్థ్యం విషయమై అజమాయిషీ అంటూ అమెరికా చేస్తున్న ప్రతిపాదనల ఉద్దేశం, లావోస్ రక్షణ రహస్యాలను తెలుసుకోవడమూ, లావోస్ సైనికుల ఆయుధాలసంఖ్యను నిర్ణయించే అధికారాన్ని కూడా పొందాలనేదే"అని చెన్-యీ అన్నారు.

భారత ప్రతినిధి ఆర్థర్‌లాల్ ప్రసంగిస్తూ, జూరిక్‌లో లావోస్ నాయకులు ముగ్గురూ కలిసి చేసిన ప్రకటనకు హర్షం తెలిపారు. జెనీవా సమావేశం సరళికే ఆ ప్రకటన మార్పులకదన్నారు.

జెనీవా సమావేశంముందున్న అమెరికా-ఫ్రెంచి ఉమ్మడి ప్రతిపాదనలూ, సోవియట్ ప్రతిపాదనలూ, జూరిక్ ప్రకటన కేవలదినంతమాత్రాన ఇక రద్దయిపోవనీ, అయితే ఒక కొత్త వాతావరణంలో ఈ ప్రతిపాదనలను పరిశీలనలోకి తీసుకోవలసి ఉంటుందనీ ఆయన అన్నారు.

బ్రిటిష్, రష్యా ప్రతినిధుల సమాలోచన

నేటి సమావేశం ప్రారంభమయేముందు సమావేశ సహాధ్యక్షులయిన జార్జి పుష్కిన్, బ్రిటిష్ ప్రతినిధి మాల్కమ్‌మాక్డొనాల్డు ఈ సమావేశమందం ప్రత్యేకంగా సమావేశమయి సమాలోచనలు జరిపారు. లావోస్‌లోని యుద్ధవిరమణ తనిఖీసంఘానికి రక్షణా సాధనాలు, మొదలయిన వాటి సప్లయి సమస్యను గురించే వీరు తిరిగి చర్చ జరిపారని దౌత్యవర్గాల వారంటున్నారు.

లావోస్ ప్రతినిధివర్గం గైరుహాజరు

లావోస్ పక్షం ప్రతినిధివర్గమూ, థాయ్‌లాండ్ ప్రతినిధివర్గమూ నేడు కూడా ఈ సమావేశంలో పాల్గొనలేదు.

వచ్చే సమావేశంలో అవి పాల్గొనవలసని ఇక్కడ అధికారవర్గాలవారు అంటున్నారు.

లావోస్‌లో ఫ్రెంచి సేనల స్థానంపై పునః పరిశీలన

లావోస్‌లో ఫ్రాన్సు తన సేనలను నిలిపి ఉంచే విషయాన్ని పునఃపరిశీలించాలని చైనా ప్రతినిధి ఒకరు పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

1959 జూలైలో సేనలను నిలిపి ఉంచడానికి తనవద్దగల హక్కులలో కొంత భాగాన్ని ఫ్రాన్సు అమెరికాకు బదిలీ చేసిందని ఆయన అన్నారు. ఈచర్య అమెరికా సేనలు లావోస్‌లో ప్రవేశించడానికి, ఆ తరువాత దుష్ప్రవర్తనలకు దారితీసిందని ఆయన అన్నారు.

లావోస్‌ను అంతిమంగా పోలీసుచట్టపరిధిలోనికి తీసుకొనిరావాలనే చైనా కమ్యూనిస్టులు కోరుతున్నట్లు చెన్-యీ ప్రసంగం విదితం చేస్తున్నదని అమెరికా ప్రతినిధి ఒకరు తరువాత ఆరోపించారు. లావోస్‌లో ఉత్తరవియత్నాంవారి "అక్రమ ప్రవేశాన్ని" అరికట్టే కంట్రోళ్ళకు చైనావారు కుముఖంగా లేరని ఆయన అన్నారు.

అమెరికా వ్యతిరేక నినాదాలతో ఫ్రెంచి రైతుల ప్రదర్శనలు

పారిస్, జూన్ 26

"మా ప్రాంతంలో అమెరికా పాడిపరిశ్రమ స్థాపించడానికి వీలులేదు, అమెరికాకు ప్రవేశం యివ్వరాదు" అన్న నినాదాలు గల అట్టలను కట్టుకొని ట్రాక్టర్లు, లారీల, మోటారువేన్లతో సుమారు 600 మంది రైతులు నేడు వాయువ్య ఫ్రాన్స్‌నగరం బౌరిల్లాక్‌లో రెండు గంటలసేపు ప్రదర్శన జరిపారు.

చికాగో కంపెనీ అనుబంధ సంస్థ ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి యత్నిస్తున్నది.

ఇప్పటికే వ్యవసాయ సరకుల ధరలం పడిపోయి రైతాంగం ఆందోళనచెందుతున్నారు. ధరలను గ్యారంటీ చేయాలనికోరుతూ ఫ్రాన్స్ దేశమంతటా బ్రహ్మాండమైన ప్రదర్శనాలు ప్రారంభమయ్యాయి.

నిన్న బౌరిల్లాక్ వీధులలో రెండు గంటలసేపు రైతు ప్రదర్శకులు రహదారాను స్తంభింపజేశారు. పోలీసులు వీరిని చెదరగొట్టడానికియత్నించడంలో అయిదుగురికి గాయాలు తగిలాయి. గాయాలు తగిలినవారిలో ఒకమంత్రి కూడా ఉన్నారు.

శ్రీ నరసింహన్ హోమ్‌షెల్డ్ ప్రధాన సలహాదారుడుగా నియామకం

విశాఖ, జూన్ 26

విశాఖ కార్యదర్శి హోమ్‌షెల్డ్‌కు ప్రధాన సలహాదారుడుగా భారతదేశానికి చెందిన శ్రీ సి. వి. నరసింహన్ నియమితులైనారు. ఇప్పటివరకూ ఈ స్థానంలో అమెరికాకు చెందిన ఆండ్రీ కోర్డియర్ వున్నారు. ఈయన ఆగస్టు 1 నుండీ విశాఖ సర్వసభ్య సమావేశ ఉపకార్యదర్శిగా వుంటారు.

హైద్రాబాద్‌లో కమ్యూనిస్టు నాయకులు

హైద్రాబాద్, జూన్ 26

బెంగుళూరులో ఇటీవల జరిగిన కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశానికి హాజరై తిరిగి తమ రాష్ట్రాలకు వెళ్తూ నాయకులు శ్రీ యు తులసి ముజఫర్ అహ్మద్, ప్రమోద్‌దాస్ గుప్త, హరికృష్ణకోనార్, నిరంజన్, సోహన్ సింగ్ జోష్‌లు హైద్రాబాద్‌లో దిగారు.

వీరు నగరంలోని ప్రధాన స్థలాలూ వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసునుకూడా సందర్శించారు. (వి.వి)

అంగోలాలో ఏమి జరుగుతున్నదో తెలుసుకొనడానికి బ్రిటన్ యిద్దరు అధికారులను పంపిస్తున్నదని విదేశాంగ శాఖ మంత్రి హోం అన్నారు.

శ్రీమతి రక్షాశరణ్ జాతీయ మహిళా విద్యా సమితి అధ్యక్షురాలు

న్యూఢిల్లీ, జూన్ 26

జాతీయ మహిళా విద్యా సమితి అధ్యక్షురాలుగా ఢిల్లీలోని ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి రక్షాశరణ్‌ను ప్రభుత్వం నియమించింది. శ్రీమతి దుర్గాబాయ్ స్థానే ఈమె నియమింపబడ్డారు.

మహిళా విద్యపట్ల విద్యాశాఖ పక్షపాత వైఖరికి నిరసనగా శ్రీమతి దుర్గాబాయ్ పై స్థానానికి రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ మీనన్ జెనీవా ప్రయాణం వాయిదా

బొంబాయి, జూన్ 26

జెనీవాలో లావోస్ సమస్యపై జరుగుతున్న అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేనిమిత్తంతిరిగి అక్కడికి ప్రయాణమైన భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఆఖరినిమిషంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకోవలసి వచ్చింది.

శ్రీ మీనన్ జెనీవా వెళ్లే నిమిత్తమై ఇక్కడికి వచ్చిన వెంటనే ఢిల్లీనుండి విదేశ వ్యవహారాలశాఖనుండి టెలిఫోను పిలుపు వచ్చినందువల్ల ఆయన తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

తారకలతో రేడియో సంబంధాలు

మాస్కో, జూన్ 26

భూమికి చాలదగ్గరలో వున్న నక్షత్రాలతో రెడియో జనరేటర్ల (శాంతి ఉత్పాదక యంత్రాలు) ద్వారా రేడియో సంబంధాలను నెలకొల్పుటకు తర్వుపని సోవియట్ శాస్త్రజ్ఞులు విజ్ఞాన పరిషత్ సభ్యులు ప్రొ॥ వి॥ కోటెల్నికోవ్ తెలిపారు. ఆ నక్షత్రాలనుండి భూమికి శాంతి ప్రసారం కావడానికి అనేక సంవత్సరాలు పడుతుందని ఆయన చెప్పారు. ఇతర రేడియో తరంగాల పద్ధతుల ద్వారా యీ విధమైన సంబంధాలు ఏర్పడడం సాధ్యం కాదన్నారు.

అమెరికా ఉపాధ్యక్షునిబీరాలు

లాస్‌ఏంజెల్స్, జూన్ 26

పశ్చిమ బ్లాక్ "స్వాతంత్ర్యాన్ని" నిలబెట్టడానికి అమెరికా దృఢనిశ్చయం చేసుకున్నదనీ, ఈవిషయమై పొరపడ వద్దని సోవియట్ పాలకులను కోరుకున్నానని అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ లాస్‌ఏంజెల్స్‌లో ఒక కొత్త విదేశాక్రమణకు శ్రీకారం భోత్సవం చేస్తూ అన్నారు.

"వెనకడుగు వేయడంవల్ల స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలమని మేమను కోవడం లేద"ని ఆయన అన్నారు.

శివాజీగణేశన్‌కి అమెరికా ప్రభుత్వ ఆహ్వానం

మద్రాసు, జూన్ 26

ప్రముఖ సినీనటుడు శ్రీ వి. సి. (శివాజీ) గణేశన్‌ని, అమెరికా సందర్శించవలందిగా అమెరికా ప్రభుత్వం ఆహ్వానించింది. ఆయన అమెరికాలో రెండుమాసాలు పర్యటిస్తారనీ, అక్కడి సినీనటులతో సంభాషణలు జరిపి, అక్కడి చిత్రనిర్మాణ పద్ధతులను పరిశీలిస్తారనీ అమెరికా ప్రచారకసంస్థ ప్రకటించింది.

ఆర్డీర్స్‌లో విప్లవకారుడు ఒక హోటలుపై గ్రనేడ్లను విసరడం వలన అయిదుగురు గాయపడ్డారు.

ఫ్రెంచి రైతులలో అసంతృప్తి జ్వాలలు

వ్యవసాయధరల మాంద్యానికి నిరసనగా దేశమంతటా అసమ్మతి ప్రదర్శనల వ్యాప్తి: రోడ్లకు వంతెనలకు బారికేడ్లు నిర్మాణం

పారిస్, జూన్ 26

వ్యవసాయ ధరలు పడిపోయిన ఫలితంగా ఫ్రాన్స్ దేశమంతటా ప్రారంభమైన రైతాంగ ప్రదర్శనలు నేడు మరింత తీవ్రస్థాయిని అందుకున్నాయి. జాతీయ రహదార్లకు, వంతెనలకు కాట్రగడలను నిర్మించి వేలాది ప్రదర్శకులు నిరసన ప్రదర్శనలు సాగించారు.

ధరలు పడిపోయినందున విడుదల కాక మిగిలిపోయిన కాలాటీచ్ పండ్లను టన్నులకొద్దీ రైన్ నదిలో గుమ్మరించారు గత కొలదివారాల నుండీ దేశమంతటా జరుగుతున్న రైతాంగ ప్రదర్శనలు నేడు ఆగ్నేయ ఫ్రాన్స్‌కు వ్యాపించాయి. ఇస్రీ, డ్రోమ్, ఆర్డాక్‌లలో పెద్దఎత్తున ఈ ప్రదర్శనలు జరిగాయి. ట్రాక్టర్లతో గూడా వచ్చిన రైతులు వ్యాంకులకు ఎదురుగుండా నిలబెట్టి ప్రదర్శనలు సాగించారు. గ్రెనోబ్లేలో ఫ్రెంచి ప్రధాని దిస్టీబాన్నును ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ఎదుట వేలాది తీశారు. గ్రెనోబ్లే రోడ్లపై రాళ్లపోశలు బండ్లయ్యాయి.

బ్రిటనీలో బంగాళాదుంపల ధరలు పడిపోవడంతో ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శనలు దేశమంతటా వ్యాపించాయి.

నియన్నాలో 250 ట్రాక్టర్లతో 1500 మంది రైతులు ప్రదర్శనలు జరిపారు.

పండ్ల మార్కెట్‌లో ధరలు విపరీతంగా పడిపోవటంవలన ఆర్డెలో రైతులు టన్నుల కొలది పీచ్ పండ్లను రైన్ నదిలో గుమ్మరిస్తున్నారు. జాతీయ రహదారులకు, వంతెనలకు కాట్రగడలను నిర్మించి రాకపోకలను స్తంభింపజేస్తున్నారు.

అయిన్స్ సమీపంలోని టూల్స్, లూర్చెల్, ట్రీలీ మొదలైనపోట్లు కూడా రైతు ప్రదర్శకులు కాట్రగడలను నిర్మించి ప్రదర్శనలు జరిపారు.

తిరుపతిలోని బంజరు భూములు వివిధ సంస్థలకోసం స్వాధీనతకు కమిటీ నియామకం

తిరుపతి, జూన్ 26

తిరుపతి పట్టణంలో, దానిచుట్టూ నెలకొల్పబడుతున్న వివిధ సంస్థల కోసం ప్రభుత్వానికి, ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన బంజరు భూములను స్వాధీనంచేసుకొనే సమస్యలుగురించి పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజుల నాయుడు అధ్యక్షతన ఒకకమిటీని నియమించింది.

ఈ కమిటీలో చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ బి. కే. అహమ్మదు, తిరుపతి దేవస్థానం ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. అన్నారావు, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వెంకటరామయ్య, పట్టణ మునిసిపల్ కౌన్సిల్ ప్రతినిధి ఒకరు, టౌనుప్లానింగ్ డిపార్టుమెంటు ప్రతినిధి ఒకరు వున్నారు.

డిసెంబరులో తిరుపతి ఆస్పత్రి ప్రారంభోత్సవం రాష్ట్రపతిని ఆహ్వానించడానికి నిర్ణయం

తిరుపతి, జూన్ 26

ఎస్. వి. రామనారాయణరావు ఆస్పత్రిని డిసెంబరులో ప్రారంభించడానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను ఆహ్వానించాలని ఆస్పత్రి సలహా కమిటీ నిర్ణయించింది. ఈ ఆస్పత్రి పరికరాల నిమిత్తం ప్రభుత్వం రు॥ లక్షలు మంజూరుచేసింది. ఈ ఆస్పత్రి సరళికే 48 లక్షల వ్యయంతో ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలు నిర్మించుకున్నారు. ఇందుకు డబ్బు మంజూరు అయింది. నీటిసరఫరాకు 8 లక్షల వ్యయంతో సంపర్క ముఖి ప్రాజెక్టును కూడా నిర్మిస్తున్నారు.

పిడుగుపాటుకు మృతి

పెద్దిచెరు, జూన్ 26

పెద్దిచెరు సమీపంలోని కొలాయడిలో గత సాయంత్రం పిడుగుపాటుకు ఒక మనిషి మరణించాడు. మరో ఐదుగురిని స్పృహతప్పిపోగా ఆస్పత్రిలో చేర్చారు. ఒకరు కోలుకున్నారు.

కువైత్-బ్రిటన్ల ఒప్పందంపై ఇరాక్ విమర్శ

బాగ్దాద్, జూన్ 27

కువైత్‌కు స్వాతంత్ర్యం ప్రకటిస్తూ బ్రిటన్, కువైత్ మధ్య జూన్ 19 న చేసుకొన్న ఒప్పందం ఒక కొత్త సామ్రాజ్యవాద ఒప్పందమని ఇరాక్ విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

అరబ్, తదితర దేశాలదౌత్య ప్రతినిధులకు అందజేసిన పత్రంలో ఇరాక్ ఇలా తెలియజేసింది: "స్వాతంత్ర్యం మునుగు మేమక కువైత్‌లో సామ్రాజ్యవాద ప్రాబల్యాన్ని కొనసాగించడం, ఇరాక్ నుంచి ఆదేశాన్ని విడగొట్టి వుంచడమే ఒప్పందం ఉద్దేశం. కువైత్ కతంలోను, ఇప్పుడూ కూడా ఇరాక్‌లో అంతర్భాగమనే శాస్త్రవాదానికి ఈ ఒప్పందం విరుద్ధంగాఉంది.

సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొనడానికి, ఇరాక్, కువైత్ ప్రజల విశ్వాసం కాపాడడానికి ఇరాక్, ప్రభుత్వం కృత నిశ్చయమై ఉంది."

కువైత్‌లో ఇరాక్ హక్కులను రక్షించే విషయంలో ప్రధాని కాసీంకు బలపరచడానికి ఇరాక్ సైన్యం సిద్ధంగా ఉందని సర్వసైన్యాధిపతి తెలియజేశారు.

కువైత్‌కు ఇరాన్, సౌదీ అరేబియాల్లో మద్దతు

లండన్, జూన్ 27

కువైత్‌ను సమర్థిస్తామని తెలియజేస్తూ, సౌదీ అరేబియా రాజు కువైత్ షేక్‌కు తెలిపి పంపినట్లు కువైత్ రేడియో నిన్న ప్రకటించింది.

కువైత్ తన స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనడానికి కృతనిశ్చయమై ఉన్నదనీ, అన్ని మిత్ర, శాంతికాముక దేశాలు తనని బలపరుస్తాయని విశ్వసిస్తున్నదని ఆ రేడియో తెలిపింది.

కువైత్‌పై జరిగే ఏ దురాక్రమణనైనా తనపై దురాక్రమణగా భావిస్తామని ఇరాక్ ప్రభుత్వానికి చెప్పబలపించినా బాగ్దాద్‌లోని తన రాయబారికి, సౌదీ రాజు ఆదేశించినట్లు కైరో రేడియో గతరాత్రి ప్రకటించింది.

కువైత్‌లో అశాంతరపరిస్థితి ఏర్పడినట్లు షేక్ ప్రకటించారనీ, కువైత్ ఇరాక్‌లో అంతర్భాగమని కాసీం చేసిన ప్రకటనకు ఆరబ్ దేశాలు అనుకూలంగా లేవనీ పశ్చిమాసియా వార్తా సంస్థ తెలిపింది.

కువైత్‌లో ఇరాక్ దౌత్యకార్యాలయాన్ని మూసివేస్తారని, ఇరాక్‌లో కాని, ఇంకేదైనా దేశంలోకాని కువైత్‌కు ఏర్పడే వివాదంలో ఇరాక్ జోక్యం చేసుకొనదని ప్రభుత్వ వర్గాలు బెయిరూట్‌లో నిన్న అన్నాయి. కువైత్ స్వతంత్ర దేశంగా ఇరాక్ చాలకాలంనుంచి గుర్తించి ఉన్నదని ఆ వర్గాలు తెలియజేశాయి.

కువైత్ సైనికులగల హక్కులనుగురించి ఇరాక్ చేసిన ప్రకటనను, తన స్వాతంత్ర్యాన్ని గుర్తించకపోవడంగా కువైత్ సోదర ఆరబ్ దేశాలకు చేసిన విజ్ఞప్తిని బరాబు లాబీవర్గాలు శ్రద్ధగా గమనిస్తున్నట్లు మ్యాయాక్కు వార్త. బరాసలో సభ్యత్వానికి కువైత్ దరఖాస్తు చేస్తే, ఆ ప్రాంతం ప్రతిపత్తి సమస్య మరింత తీవ్రరూపం ధరిస్తుందని వార్తా ఉద్యోగులుఅన్నారు బరాసా సభ్యత్వానికి దరఖాస్తుచేయాలని కువైత్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కువైత్‌ను శాంతియుత మార్గాలద్వారా విలీనం చేస్తామని కాసీం ప్రకటించిన వ్యవస్థ్యాన్ని ఈ వివాదం పశ్చిమాసియాలో సంక్షోభానికి దారితీయక పోవచ్చునని భావిస్తున్నారు.

ఢిల్లీలో ఆరుగురి మరణం

న్యూఢిల్లీ, జూన్ 26

ఢిల్లీలోని ఒక ఫ్యాక్టరీలో గోడ కూలిపడి ఆరుగురు మరణించారు. శవాలను బయటికి తీయడానికి ఢిల్లీ అగ్నిమాపకశాఖవారు రాత్రులకి వచ్చిందని.

ఆర్మూరుతాలూకాఖారిజ్ ఖాతా భూములనుండి రైతుల బేదఖల్

భూములపై పట్టాలకు రైతులదరఖాస్తులున్నా కూడా సాగుదార్లపై జరిమానాల విధింపు

నిజామాబాద్, జూన్ 26

నిజామాబాద్‌జిల్లా ఆర్మూర్ తాలూకాలోని ఖారిజ్ ఖాతా భూముల నుండి సాగుదార్లను బేదఖల్ చేయమని ప్రభుత్వం నోటీసులు జారీచేస్తున్నది. ఈ నెపాన్ని చాటుగాచేసుకొని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు లోగడ-గుంజిన లంచాలే గాకుండా, యిప్పుడు మరీ లంచాల వేటను తీవ్రతరం చేశారు. ప్రభుత్వం లోగడ సాగుకు తాననుమతించి యుండి కూడా - సాగుదార్లపై జరిమానాలు విధిస్తున్నది.

ఈ ఖారిజ్ ఖాతా భూములను స్వంతభూమిలేని బీద రైతులు, హరిజనులు గత కొన్ని సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్నారు. ఆ భూములకు శిస్తు వగైరా చెల్లిస్తూయున్నారు. కొన్ని భూములను సాగుచేసుకొనుటకు తాత్కాలికంగా మంజూరు యిచ్చియున్నారు. అనేకసుంది బీద రైతులు, హరిజనులు కొంతకష్టం, నష్టంగూడా భరించి భూములను అభివృద్ధిగూడా చేశారు. తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాల కొరకు లోగడ ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపలనే వీరు దరఖాస్తులు యిచ్చియున్నారనుకూడా.

ఈ స్థితిలో యిప్పుడు హఠాత్తుగా యీ భూములు సాగుచేసుకొనే రైతులందరికీ బేదఖల్ నోటీసులు జారీ చేస్తున్నారు. ఒక్కొక్క రైతుపై రు. 25 నుండి రు. 100 వరకు జరిమానాలు విధించి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారుకూడా.

ఈ భూములనుండి బేదఖల్ చేయుటకు గిర్దావర్ (రెవిన్యూ ఇన్‌స్పెక్టర్)లకు పూర్తి అధికారాలిచ్చి బేదఖల్ చేయిస్తున్నారు. ఈ విధంగా గిర్దావర్లకు బేదఖల్ చేసే అధికారాలు ఇవ్వటంవల్ల రైతులనుండి వారు విచ్చలవిడిగా లంచాలు గుంజుతున్నారు.

ఇంతకుముందే ఖారిజ్ ఖాతాభూములపై ప్రతి ఎకరానికి రు. 100 నుండి రు. 200 వరకు లంచాలు గుంజారు. తిరిగి ఇప్పుడు యీ ఆర్డరువల్ల మళ్ళీ గుంజటానికి అవకాశాలు ఏర్పడి విపరీతంగా గుంజుతున్నారు.

గత సాలుగయిదు సంవత్సరాల నుండి భూస్వాములు లంచాలద్వారా దొంగపట్రాలు (వేలాలు) చేయించి వేలకొలది ఎకరాలు పట్టాలు పొందియున్నారు. ఈ విషయం ఎన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికీ యీ భూములను గురించి ఇంతవరకూ ఏమీ చర్య తీసుకోలేదు.

బేదఖల్లను ఆపాలని జిల్లా కమ్యూనిస్టు నాయకుని అభ్యర్థన

నిజామాబాద్, జూన్ 25

ఆర్మూర్‌తాలూకా ఖారిజ్ ఖాతా భూములనుండి బేదఖల్ చేస్తూ ప్రభుత్వం నోటీసుల నివ్వటాన్ని ఆపాలని కోరుతూ నిజామాబాద్‌జిల్లా కమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ సుంకరవెంకట్రామయ్యగారు ఒక ప్రకటనచేశారు.

వారు ఆప్రకటనలోయిలాఅన్నారు.

"ఇప్పుడుస్వంతభూమిలేని బీదరైతులను భూములనుండి బేదఖల్ చేయడం చాలా అన్యాయం కాబట్టి ప్రభుత్వం వెంటనే జరిమానాలు వసూలుచేయటం ఆపాలి. రైతులకు జారీచేసిన బేదఖల్ నోటీసులు వుపసంహరించాలి. ఇప్పటికే అనేకమంది బీద రైతులపద్ద జరిమానాలు నిర్బంధంగా వసూలుచేశారు. కాబట్టి తక్షణం బేదఖల్నను ఆపాలి. లంచాల వేటను అరికట్టాలి."

'కాంగో సైన్యం' రాజకీయాల్లో పాల్గొనదు మొబుటూ ప్రకటన

లియోపాల్డ్‌విల్లే, జూన్ 26

కాంగో పార్లమెంటు సమావేశమవుతున్నప్పుడు తన సైన్యం "ఖచ్చితమైన తాటస్థ్యాన్ని" పాటిస్తుందని జనరల్ మొబుటూ నేడొక ప్రకటన చేశారు.

"ఇప్పటి నుండి రాజకీయాల్లో సైన్యం ఇక పాల్గొనద"ని ఆయన అన్నారు.

స్టాన్లీవిల్లేలోని లుమంబా అనుచరుడయిన ఆంటోనీ గిజెంగా ప్రభుత్వానికీ, లియోపాల్డ్‌విల్లేలోని ప్రభుత్వానికీ ఒక ఒప్పందం కుదిరిందని, ఆయన తెలిపారు.

"ఈ ఒడంబడికపై సంతకం చేసిన మా ప్రభుత్వానికి సేవచేయడమే నా ఏకైక కర్తవ్యం. పార్లమెంటు విశ్వాసం పొందిన ఏ ప్రభుత్వం పట్ల అయినా నా సైన్యం విధేయతతలిగి ఉంటుంద"ని మొబుటూ తన ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబరు 1 నుండి రైస్‌మిల్లులు బంద్

ప్రదేశ్ బియ్యంమిల్లు యజమానుల సంఘ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లు యజమానుల సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చనిచో, ఆంధ్రప్రదేశ్‌లో గల మిల్లు యజమానులందరూ తమ వ్యాపారం నిలుపుదలచేసి, సెప్టెంబరు 1 వ తేదీ నుండి మిలులనుమూసివేయాలని, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జి. వీరారెడ్డిగారి అధ్యక్షతన నేటి సాయంత్రం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లు యజమానుల సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. ఈసమావేశం ఇచ్చట కృష్ణాజిల్లా బియ్యం మిల్లు యజమానుల సంఘ భవనంలో జరిగింది.

ఆ తీర్మానంలో ఈ క్రింది కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు:

1. మన్నన పుస్తకముల ఆధారంగా పన్నుల విధించే విధానం ఉపసంహరించుకోవాలి.

2. పాలసు శాతం పన్ను చెల్లించినపుడు 'సి' ఫారం బాకులు చేయు పద్ధతిని విరమింప చేయాలి.

3. ఎతరిపద్దనో దొరికిన చిత్తు కాగితాల ఆధారంగా టర్నోవరు రెట్టింపు రెట్లు వెంచి పన్ను విధించు విధానం రద్దు పర్చాలి.

4. మిల్లు యజమానులు అమ్మిన బియ్యం ఈ రాష్ట్రంలోనే వినియోగమైనట్లు యజమానులే ధృవపర్చాలనే విధానం రద్దుపర్చాలి. ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేసిన వారినుండే అదనపు 1 శాతం పన్ను వసూలుచేయాలి.

మరొక తీర్మానంలో, బాగస్వామ్య సరళ రాజకీయపోటుంబలన బియ్యం వ్యాపారం దెబ్బతింటోందనీ, పంపకం సక్రమంగా లేదనీ, ఈ విషయాలను కైత్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చుటకు ఒక రాయబారవర్గాన్ని పంపటానికినిర్ణయించారు.

శ్రీ కృష్ణమీనన్ ఎన్నికల్లో బొంబాయి నియోజకవర్గంనుండి పోటి

బొంబాయి, జూన్ 25

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ వచ్చే ఎన్నికల్లో ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుండి లోక్‌సభకు పోటీచేయనున్నారు. ఆయన నేడే నామినేషన్ పత్రాలను శాఖలు చేశారు. వాటిని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అందజేశారు.

అమెరికాలోని న్యూ ఆల్బియన్స్ అంతర్జాతీయ విమానాశ్రయ భోజనశాలలో జాతివివక్షతను నిర్మూలించడానికి న్యాయశాఖ కోర్టులో దావా వేసింది.

అమరావతి స్థితికి ఎవరు బాధ్యులు?

విచారణ జరగాలని కేరళ కాంగ్రెస్

దుకాణాల చట్టం క్రింద జరిమానాలు

కరీంనగర్, జూన్ 25

కరీంనగర్ లేబర్ యిన్స్పెక్టర్ దుకాణాల చట్టం ఆయా నిబంధనలు పాటించనందున రు.20 మొదలు, రు.48 వరకు నలుగురు వ్యక్తులకు, ఒక చేనేత ఫ్యాక్టరీకి జరిమానాలు విధించారు.

రేడియో

గురువారం, జూన్ 29

శక 1883 ఆషాఢ 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార వివరాలు; 6-40 భక్తిరంజని: పదాలవి బ్రహ్మశ్రీ ఆంధ్ర కృతులు; 7-0 తె. వా; 7-15 నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (హై. రి); 1-0 నాదస్వరం; 1-30 రేడియో కళాశాల [ఆంగ్లం]; 1-50 తె. వా; 2-0 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 రాష్ట్రీయ భివృద్ధి: మూడవ ప్రణాళికాభివృద్ధి [చర్చ] (హై. రి); 7-45 సంగీత శిక్షణ; 8-30 రేడియో న్యూస్ రీల్ [ఆంగ్లం] (ఫీ. రి); 8-40 లలిత సంగీతం; 9-0 ఆం. వా; 9-1 హిందీ సంగీతం; 9-30 సమకాలీన భారతీయ సాహిత్య కార్యక్రమం; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 సంగీత పరిచయం; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-0 స్త్రీ సంసార్ [ఉర్దూ]; 1-30 విశ్వవిద్యాలయాలకు (వి. రి); 1-50 తె. వా; 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 ఉ. వా; 2-20 హైదరాబాద్ బి వలె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 మరాఠీ శ్రోతలకు; 7-0 తె. వా, 7-15 కలమ్-ఏ-శాయిర్ [ఉర్దూ]; 7-30 రాష్ట్రీయభివృద్ధి - గోష్ఠి [ప్రసంగము]: 7-45 రాగం, తానం, పల్లవి (మ. వి. రి); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 వినాన సంగీతం; 8-45 రాగ్ అభోగ్; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 విజయవాడ వలె; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 8-45 ప్రసార సమాప్తి.

40.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-0 ఎస్. పద్మ, ఎస్. రాజ కుమారి; 1-30 హై. ఎ. వలె; 2-0 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె; 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె; 9-0 ఆం. వా; 9-15 లలిత్ సంగీత్; 9-30 హై. ఎ. వలె; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-55 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 హేమలతా బాలకృష్ణన్; 8-0 ఆం. వా; 8-15 ప్రసారసమాప్తి.

211.8 మీ (1420 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు [తమిళం] (తిరుచ్చినుండిరిలే), 12-30 ప్రసార సమాప్తి.

1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గానసుధారి; 1-50 తె. వా; 2-0 మధుర గీతం; 2-10 ప్రసార సమాప్తి.

211.8 మీ (1420 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-5 ప్రాంతీయ కెయిదిగళ్; 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 శాస్త్రీయ సంగీతం - ఆయుర్వేదం: శ్రీహరి [తమిళ ప్రసంగం]; 6-30 శ్రీ. శంకరిఅమ్మాళ్; 7-0 తె. వా; 7-15 క్లారినెట్, వీణ; 7-45 వేణువు, వయొలిన్, మృదంగం; 8-30 శ్రోతలు కోరిన పాటలు; 9-0 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 వాద్యసంగీతం; 9-30 విజయవాడ వలె; 10-30 ప్రసార సమాప్తి.

తృతీయ ప్రణాళికలో విద్యా సమస్యలు

రాష్ట్ర విద్యా శాఖా కార్యదర్శుల, డైరెక్టర్ల సభలో కేంద్ర విద్యా సలహాదారు ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 25

తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటిసంవత్సరం ప్రారంభమైనందున ఆ ప్రణాళికరీత్యా కొత్త సవాళ్ళను, కొత్తబాధ్యతలను ఎదుర్కొనవలసివున్నదనీ, అందువల్ల ఉమ్మడి సమాలోచనలు జరిపి, సాధనసంపత్తిని సమీకరించుకుని ఆ బాధ్యతల నిర్వహణకు మనం సంసిద్ధులం కావాలని కేంద్రప్రభుత్వ విద్యాసలహాదారు శ్రీ ప్రేమకృపాల్ న్యూఢిల్లీలో ఇటీవల రెండురోజులపాటు జరిగిన రాష్ట్ర విద్యా శాఖా కార్యదర్శుల, డైరెక్టర్ల ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ కృపాల్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: తృతీయ పంచవర్ష విద్యాప్రణాళిక ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో లక్ష్యించిన అభివృద్ధి కార్యక్రమాలకంటె విస్తృతమైన కార్యక్రమాలతో కూడి వున్నది. దానితో పాటు తృతీయ ప్రణాళికలో కొన్ని విశిష్టమైన కార్యక్రమాలు కూడా వున్నాయి. ఇంతకుముందు రెండు ప్రణాళికలలోని విద్యాభివృద్ధికి కలుగనగా కొన్ని పథకాలు, ప్రాజెక్టులూ వుండడం, వాటన్నింటినీ ఇంచుమించుగా ఒకే పద్ధతిలో అమలు జరపడానికి కృషి జరగడం సంభవించింది.

తృతీయ ప్రణాళికలో కొన్ని జాతీయ ప్రాముఖ్యంగల కార్యరూపాలకూ, కార్యక్రమాలకూ హామ్చు ప్రాధాన్యం ఇవ్వబడింది. ప్రాజెక్టులన్నీ ఒకే ఒక సమ పద్ధతిలో నిర్వహించబడాలన్న పూర్వ విధానం మార్చుచేయబడింది. ఈ మార్పు రాష్ట్ర ప్రణాళికలు కేంద్ర మంత్రిత్వశాఖ ప్రణాళికలను రూపొందించిన తీరులో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. రాష్ట్రాలు నిర్వహించవలసిన పథకాలు ప్రణాళికలోని రాష్ట్రాల రంగంలోనూ కేంద్రప్రణాళికలం అభివృద్ధిభారతప్రాముఖ్యంగలవో అట్లే. తేడా ప్రయోగరీత్యా అనుభవం కడింపవలసివచ్చినట్లు, ప్రత్యేక శిక్షణాశాఖా కార్యాల కల్పనకు పరిమితం చేయబడ్డాయి.

మొత్తంమీద రాష్ట్రమైతే మరి కేంద్రమైతే జాతీయ ప్రణాళికా లక్ష్యాల సాధన దృష్టిలోనే ఆ పథకాలను అమలు జరపాలి. ఇందుకోసం కేంద్ర మంత్రిత్వశాఖ, రాష్ట్ర శాఖల మధ్య సన్నిహిత సంబంధం వుండాలి. సాధించిన అభ్యుదయాన్ని కమిటీగా సమీక్షించాలి. తృతీయ ప్రణాళికలో విద్యాభివృద్ధి పథకాల నిర్వహణకు పాలకశాఖలు గురుతర బాధ్యతలను నిర్వహించవలసి వున్నది. మీ అభివృద్ధి కృషి నిర్వహణ మూడూలు అభివృద్ధి కృషి నిర్వహించవలసిందిగాడు. విద్యా సమస్యలను నిశితదృష్టితో క్షుణ్ణంగా పరిశీలించి పాలక సంబంధమైన ప్రత్యేక నైపుణ్యంతో వాటిని నిర్వహించాలి. ఎంతటిదాగరూకతతో రూపొందించిన పథకాలైనా సమర్థతతోనూ, వేగంగానూ అమలు జరపకపోతే సత్ఫలితాలు సిద్ధించవు.

వివిధ స్థాయిలలోనూ బాధ్యతల నిర్వహణకు సంబంధించి శిక్షణనిచ్చి తయారు చేయడం అత్యవసరం. ఉద్యోగము చేస్తూ శిక్షణ పొందడం మంచిదే అయినా అది పరిపోదు. విద్యాశాఖలో సేంధాపులైన సవాళ్ళ నిర్వహణకు తగినట్లుగా ఉద్యోగ నియామక పద్ధతులను పరిశీలించాలి. శిక్షణ ద్వారానూ, సక్రమ పద్ధతుల ద్వారానూ ఉద్యోగ నియామకాలు చేయడం విషయంలో లాభాధిపత్యులు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలి. పని సాధించేనూ, వీలుగానూ జరగడానికి ఆ పద్ధతులను రూపొందించబడినా, వాటిని సక్రమంగా అమలు జరుపక పోవడంతో ఎక్కువ అలస్యాలు జరుగుతున్నాయి. అన్ని శాఖలకూ వర్తించే విధానాలను ఒక శాఖ మార్పుచేయడం సాధ్యం కాకపోయినా, ఒకే శాఖ రూపొందించిన విధానాలను పునః పరిశీలించి తగిన మార్పులు చేయవచ్చును. వివిధ స్థాయిలలోనూ అధికారం దత్తం చేయడం మరొకటి. కేంద్రీకృత పరిపాలన మితిమీరితే కృషి ఎక్కువ వృథా అయిపోతుంది. దైనందిన వ్యవహారాలకు శాఖాధిపతులు ఎక్కువ కాలాన్ని వ్యయపరచడం పరిపాటి అయిపోయింది. ప్రతివారికీ బాధ్యతలు ఎక్కువవుతే, వాటి నిర్వహణకు తగిన అధికారం ఇవ్వాలి.

ప్రణాళికల రచనా విభాగాన్ని పటిష్ఠం చేయాలన్న ప్రతిపాదన చాలా నీయాంశాలలో వున్నది. పంచవర్ష ప్రణాళికలు మార్పులకు లోనైనా వినిపిస్తాయి. ఈ సంవత్సరపు కార్యక్రమాన్ని అమలు పరచడానికి మధ్యంతర సమీక్షలు కార్యక్రమాల విషయం ఆలోచించాలి. వీటన్నిటికీ సంబంధమైన వివరాలు శాఖాలు. ఇందుకు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలి. మరొక ముఖ్యవిషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి వివిధ కార్యక్రమాలకిత్యా సాధించిన అభ్యుదయాన్ని తెలుపుగా సమీక్షించాలి. జిల్లా, ప్రాంతం, రాష్ట్రాలవారీగా ఆ సమీక్ష జరగాలి. అంతేగాక మండలాలవారీగానూ, గ్రామం మొత్తంమీద కూడానూ అట్టి సమీక్షలు జరగాలి.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ అమలు జరిపే పథకాలనుగురించి కేంద్ర విద్యా సలహా సంఘం గత సమావేశంలో చర్చించినందువల, వాటన్నింటినీ ఈసారి ఎజెండాలో చేర్చలేదు. కేంద్ర పరంగానేమి, రాష్ట్రాల పరంగా నేమి అమలు జరగవలసిన ముఖ్య కార్యక్రమాలను వైజ్ఞానిక విద్య, జాతీయ స్కాలరు షిప్పులు, మొదలైనవి మాత్రం చేర్చబడ్డాయి. ఉత్తమ పాఠ్య విషయాలు, పాఠ్యక్రంథాలు, అధ్యాపక శిక్షణ, మేలురకం పరీక్షా విధానాలు ముఖ్యమైనవి.

విద్యా ప్రమాణాలు సన్నగిల్లిపోయాయన్న ఆందోళన పలుచోట్ల వ్యక్తం చేస్తున్నారు. మొత్తం సమస్యను సరుగ్రమైన పద్ధతిలో పరిష్కరిస్తే విద్యాప్రమాణాలను నిలబెట్టడం సాధ్యమౌతుంది.

విద్యా పాఠనం, విద్యావిధానాలు భారతమైనవి తోడాదగారి. విద్యా విధానం సమానత్వంలన్న సిద్ధాంతంపై ఆధారపడివుండాలి. ప్రాథమిక విద్యా దశలో ఉచిత నిర్బంధ విద్యను ప్రవేశపెట్టడమేగాక సాధారణంతులైనవారికి ఉన్నత విద్యావకాశాలు లేకుండా చేయరాదు. వెనుకబడ్డ ప్రాంతాలకు, దీనవర్గాలవారికి ప్రత్యేక సహాయం ఉండాలి. మనకేళ్లు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు విద్యా విధానం తోడ్పడేదిగా ఉండాలి. ఇతిహాసాది శాస్త్రాలు, విజ్ఞానశాస్త్రాల బోధన సమంగా జరగాలి. విద్యా ప్రమాణాలు పెంపొందాలి.

రానున్న ఐదుసంవత్సరాలలోనూ మన బాధ్యతలు గురుతరమైనవి, అతి ముఖ్యమైనవి నూ; వాటి సక్రమ నిర్వహణపైనే ఆర్థిక సాంఘిక పురోభివృద్ధి ఆధారపడి ఉన్నది. వ్యక్తి వికాసానికీ, సాంఘిక పురోభివృద్ధికీ విద్య యొక్క ఆవశ్యకతను యీనాడు గుర్తించినంతగా యింతకు ముందెన్నడూ గుర్తించలేదు. భాగ్యవంతమైన శకాలు, ఐదుగు జేళాలలోని భౌతిక పరిస్థితులలోని తేడాలకంటె విద్యావిషయంగా ముందంజ వేసిన, వెనుకబడిన దేశాల మధ్య గల తేడాలు ఎక్కువ ముఖ్యమైనవి ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి సత్వరకృషి జరగాలి. ఈ విషయంలో విద్యా విధానంయొక్క బాధ్యత గురుతరమైంది. ఈ సవాళ్ళను ఎదుర్కొని మనం లక్ష్యించిన వాటికంటె ఉత్తమ ఫలితాలను సాధించగలమని ఆశిస్తున్నాను."

బజారు ధరలు

విజయవాడ, జూన్ 27

(మధ్యాహ్నం గం. 1 తరువాత)

బంగారం		
తేలియని పోట్లా	142	0 0
మేలు	141	12 0
కడకడ	96	4 0
కొండి: 100 తులములు	234	0 0
1 తులము	2	6 0
ధాన్యం (కొత్తవి)		
24 కేంద్రము	82	0 0
కంకసన్నాలు	80	0 0
అక్కుర్లు	28	0 0
తుమ్మ		"
బియ్యం (కొత్తవి)		
24 కేంద్రము	76	0 0
కంకసన్నాలు	70	0 0
అక్కుర్లు	62 0 0	66 0 0
తుమ్మ		"
అపరాలు		
మినుములు (100 కి)	51	8 0
కందులు (100 కి)	64/-	67 0 0
నల్లశెనగలు [మూడాకి]	46-/	48 0 0
పచ్చశెనగలు	280	49 8 0
శనగపప్పు (పంబాల్)	926.	69 8 0
శనగపప్పు తూకి (40కి)	84/-	87/-
ఉలవలు (100 కి)	35/-	41 0 0
అలసందలు (75 కి)		53 0 0
పంచదార (ఉయ్యూరు)	116	4 6
కొబ్బరికాయ పెద్దవి 1½ డు.	42	8 0
కొబ్బరి 10 కి.	5-0-0	5 8 0
బెల్లం 11.20 కి.	3 2 0	5 4 0
మిర్చి 10 కి (కొత్త)	18/-	20 0 0
ఉల్లి "	3/-	3 1 0
చింతపండు (10కి)	7 0 0	9 8 0
వుప్పులపాటి " మ.		80 0 0
పేరుశెనగపప్పు (పొత్తరి)		91 0 0
(కొత్తది)		81 0 0
తేలియని పేరుశెనగపప్పు	26	0 0
నేతి 160 రూపాయలు	27	0 0
కొబ్బరినూనె 1000	222/-	200/-
వంటనూనె 100	147	8 0
పిండి ఫార్వర్డు	188	0 0
కర్రపుడి 2 కి పట్టు	14	0 0
కర్రపుడి 8 పట్టు	16	0 0

గుల్జారీ కమీషన్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారం

అనుచితమని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శ

రాజమండ్రి, జూన్ 26

ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నియమించిన గుల్జారీ కమీషన్ కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తూనే 1951 ఒప్పందానికి తాము కట్టుబడివున్నామని మరో వంక చెప్పడం పరస్పర విరుద్ధంగా వున్నాయని ఆంధ్ర ప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడ విమర్శించారు.

రాజమండ్రి న్యాయవాదుల సంఘం సమావేశంలో ఇటీవల ప్రసంగిస్తూ శ్రీ విశ్వనాథం ఇలా అన్నారు:

"1951 ఒప్పందంతో వివిధరాష్ట్రాలతో ప్రణాళికా సంఘం అంగీకారం కుదుర్చుకోవడంలోని ఉద్దేశం భారత దేశాన్ని ఆహార ధాన్యాల్లో స్వయం సమృద్ధం చేయడమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కంప్రతింపులుకూడ జరుపకుండ గుల్జారీ కమిషన్‌ను కేంద్రప్రభుత్వం నియమించింది. 1951 ఒప్పందాన్ని ఘోరంగా లిఖించిన లకు ఇందుమూలంగా చేయతలపెట్టిన అన్యాయాన్ని న్యాయవాదులంతా ఎదుర్కొనాలి.

గుల్జారీ కమిషన్ కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తున్నది. అదే సమయంలో తాను 1951 ఒప్పందానికి కట్టుబడివున్నానని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఈ రెండూ పరస్పర విరుద్ధాలు. 1951 ఒప్పందంద్వారా పరిష్కారమైపోయిన సమస్యలన్నీ గుల్జారీ కమిషన్ నియామకం ద్వారా మళ్ళీ తలెత్తాయి.

1951 ఒప్పందాన్ని మన్నించితే అందువల్ల ఒక్క ఆంధ్రకే కాక నలభైకోట్ల భారతీయులు లాభం పొందుతారు."

సభకు అధ్యక్షత వహించిన న్యాయవాదుల సంఘాధ్యక్షులు శ్రీ బి. బాబీరాజు కృతజ్ఞతాపూర్వక వందనం చదివారు.

నిర్బంధోచిత ప్రాథమిక విద్యా వారోత్సవాలు

విజయవాడ, జూన్ 27

జూన్ 28 నవ పెదారికట్ల గ్రామములో 500 మంది బాలబాలికలతో గొప్ప పూర్ణకుంభ జరిగింది. అనంతరము మాధ్యమిక పాఠశాల ఆవరణలో పాదిలి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. రామిరెడ్డిగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. ఆ సభలో బాలబాలికలు, పురప్రజలు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

సభలో కనిగిరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. కృష్ణమూర్తి, సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ పి. కొలుగొండయ్య, మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. ఎల్. నరసింహం గార్లు నిర్బంధ విద్యాచట్టమును తూరించి ఉపన్యసించారు.

సమితి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. ఆదిరెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది. పిల్లలకు ఫలహారములు పంచిపెట్టారు.

యాడికిలో

అనంతపురం జిల్లా యాడికి ప్రాథమికోపాధ్యాయులు ఒక వారము రోజులుగా ఇంటింటికీ వెళ్లి 6,7 సంవత్సరముల వయస్సుగల బాలబాలికలను పాఠశాలల్లో చేర్చుటకు ప్రచారము గావించారు. 22వ తేదీ సాయంకాలం 600 మంది బాలబాలికలతో పెద్దూరు వ్యాసులో ప్రచారము చేశారు. తదనంతరము పిల్లలకు పప్పు బెల్లములు పంచారు.

నూజివీడు, విస్సన్నపేట పంచాయతీ సమితులలో

నూజివీడు పంచాయతీ సమితిలోని పామర్రు, జంక్షన్‌లలోనూ, విస్సన్నపేట సమితిలోని పోలవరంలోనూ 20, 21 తేదీలలో విద్యాప్రచార సందర్భముగా బహిరంగసభలు జరిగాయి. పామర్రు జంక్షనులో, పామర్రు పంచాయతీ అధ్యక్షులు, సమితి సాంఘిక విద్యా నిర్వాహకుడు, జిల్లా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు, సుప్పగుపాడు ప్రాథమిక విద్యాశిక్షకుడిని తెలియజేసి, ఐదు తరుగుల పిల్లలను పంపవలసిందిగా కోరారు. పోలవరంలో విస్సన్నపేట సమితి అధ్యక్షులు శ్రీ ఐ. వి. వెంకటరావు, బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ వేపిన, వెనుకబడిన దేశాల మధ్య గల తేడాలు ఎక్కువ ముఖ్యమైనవి ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి సత్వర కృషి జరగాలి. ఈ విషయంలో విద్యా విధానంయొక్క బాధ్యత గురుతరమైంది. ఈ సవాళ్ళను ఎదుర్కొని మనం లక్ష్యించిన వాటికంటె ఉత్తమ ఫలితాలను సాధించగలమని ఆశిస్తున్నాను."

కొచ్చర్లకోట రాజు, కాంధీరు విద్యా నిర్వాహకుడు, శ్రీ కోటేశ్వరరావు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. వి. కొక్కిలిగడ్డ రామకృష్ణ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాలను తెలియజేశారు. పైగా గ్రామములలోనూ శ్రీ కొమరగిరి దాసుచే హరికథ చెప్పబడింది.

పామర్రులో

పామర్రులో ప్రాథమిక విద్యా వారోత్సవం జూన్ 17నుండి 23వరకు జరుపబడింది. 500 మంది పిల్లలతోటల్లోను, నివాసములతోను ఊరేగింపు జరిగింది. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఇంటింటికీ వెళ్ళి పైచట్టమును గురించి చెప్పగా టియ్యూలు, దీపపు కమ్మల రూపములో విరాళములు కనూలు చేశారు. 500 మంది బడిపిల్లలకు పాఠశాలలో భోజనము పెట్టబడింది. కాని చేద పిల్లలకు ప్రతి రోజు మధ్యాహ్న భోజనమునకు విరాళములు ఇచ్చుటకు ప్రజలు సుముఖముగా కన్పించలేదు. పైగా ధ్యక్షత ప్రభుత్వమే నిర్వహించ కలయునని కొందరూ, కేవలస్థానములపై కచ్చు ఆదాయమూ యిందుకు ఖర్చుపెట్టి కలయునని మరి కొందరూ సూచించారు.

విజయవాడ విశేషాలు

నాటకంగామారిన ఎన్నికలపట్ల ప్రదేశ్ ఓటర్లకౌన్సిల్ ఆందోళన

కాంగ్రెస్ నైతిక హీనతపట్ల ఆవేదన: సద్వర్తనులనే అభ్యర్థులుగా వుంచాలని వివిధ రాజకీయ పక్షాలకు సూచన

విజయవాడ, జూన్ 27

ఎన్నికల నిర్వహణలో ప్రధాన రాజకీయపక్షమూ, అధికార పక్షమూ అయిన కాంగ్రెసుపార్టీ నైతిక హీనప్రవర్తనలపట్ల ప్రదేశ్ ఓటర్ల కౌన్సిల్ సభలో ప్రసంగించిన వక్తలు తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చారు. ఎన్నికలు ఒక నాటకంగా మారుతూండటం పట్ల నిరసన తెలుపుతూ, సద్వర్తనులైన అభ్యర్థులనే నిలబెట్టాలని అన్ని రాజకీయపక్షాలనూ కోరుతూ వారొక తీర్మానం చేశారు.

కొచ్చి ఎన్నికలలో ఓటర్లను వైతన్య పరుతులనుచేసి, సద్వర్తనులగిన అభ్యర్థులను వివిధ రాజకీయ పార్టీలు నిర్ణయించేటట్లు చూచేనిమిత్తం రాష్ట్రంలోని, అన్ని జిల్లాలలోను ఓటర్ల కౌన్సిళ్లను కొలకొల్పాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశానికి శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణమ్మ సారథ్యతన వహించారు.

ఈ క్రింది వారితో రాష్ట్ర ఓటర్ల కౌన్సిల్ అడహాక్ కమిటీని కూడా ఈ సమావేశంలో ఎన్నుకున్నారు.

శ్రీయుతులు సాధు సుబ్రహ్మణ్యం (కనీస్టేబరు) గడ్డం సుబ్బారావు, లింగం రాజగోపాలరావు, ఉప్పులూరి రామశాస్త్రి, వి. సి. రంగారెడ్డి, చెన్నప్ప, గుళ్ళపల్లి రామప్రభ్యాం, ఎర్నేని సూర్యనారాయణ, తల్లాప్రగడ నరసింహశర్మ, వెంపటి సూర్యనారాయణ, టంగుటూరి నరసింహారావుగార్లు కమిటీలో సభ్యులుగా ఉంటారు.

ఇతర సభ్యులను తోడ్పడు చేసుకోవటానికి కన్వీనరుకు అధికారం యిచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా ఎన్నికలకు సంబంధించి ఈ నెల 8, 9 తేదీలలో విజయవాడలో జరుగుతుంది.

అంతకు ముందు చర్చలో శ్రీ గడ్డం సుబ్బారావుగారు మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకు, కంపెనీలు చందాలు ఇవ్వటాన్ని పార్లమెంటులోని ఇతర పార్టీలు వ్యతిరేకించినప్పటికీ కాంగ్రెస్ వారు తీర్మానాన్ని ఆమోదించారనీ, దీని ఫలితంగా మధ్యంతర ఎన్నికల్లో తేరకేలోనూ, ఒరిస్సాలోనూ లక్షల కొలది రూపాయలను మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చుపెట్టారనీ, అందువల్ల మనది నేతిబీరకాయ ప్రజాస్వామ్యం అయిందనిఅన్నారు. నేడుఆర్థికస్థితి మరుగు ఉన్నవారే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబడే గుణగుణున్నారనీ, త్రోసుడుకేసి మంత్రులు ఎవరా? అని వెతుక్కోవలసివస్తోందనీ చెప్పారు. సద్వర్తనులగిన అభ్యర్థుల్ని నిర్ణయించాలని వివిధపార్టీలకు విజ్ఞప్తి చేయాలని కోరారు.

శ్రీ లింగం రాజగోపాలగారు (పెదపాడు) గారు ప్రసంగిస్తూ, అన్యాయం జరుగుతూఉంటే ఎదిరించే శక్తిలేకుండా పోయిందనీ, గ్రామాల్లో కాంగ్రెసువాదులు పంచాయతీలను సొసైటీలను చేతిలో పెట్టుకొని నియంతలుగా వ్యవహరిస్తున్నారనీ, అందువలన ప్రజలలో చైతన్యం లేకుండాపోయిందనీ, అన్యాయాన్ని ఎదుర్కొనేటట్లు చేయాలనీ కోరారు.

తమ పదవులను నిలబెట్టుకోడానికి కాంగ్రెసువాదులు గ్రామాల్లో ముఠాతగాదాలు పెడుతున్నారనీ, ఈ అన్యాయాన్ని అరికట్టటానికి అవసరమైతే సత్యాగ్రహంచేయాలనీ శ్రీ అక్కమూరు నాగేశ్వరరావుగారు సూచించారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు మాట్లాడుతూ, గాంధీగారి తీరును జ్ఞాపకానికి వాడుకుంటున్నారనీ, దైవభక్తుల్ని ప్రోత్సహించటానికీ, గాంధీగారి నిర్మాణ కార్యక్రమాన్ని అమలుజరపటానికీ పూనుకోవాలని కోరారు.

అధ్యక్షులు శ్రీ వెంకట కృష్ణయ్యగారు ప్రసంగిస్తూ, ధన ప్రాబల్యం ఎక్కువైందనీ, విదేశాలనుండి అప్పులు తీసుకురావడం జాతి అయిందనీ, దీనివలన మన ఆర్థిక విధానం దెబ్బతింటుందనీ, నోట్ల ముద్రణం పెరిగిపోతోందనీ చెప్పారు. భూతి పరిక్రమలను ప్రోత్సహించాలనీ, గ్రామీణ అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలనీ కోరారు. అన్యాయానికి ఒడిగట్టిన ప్రస్తుత ప్రభుత్వవిధానాలను ఎదిరించాలనీ, అందుకుగాను విలువలేని ఇప్పటి నోట్లను తగలబెట్టాలనీ అన్నారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ, సర్వోదయవాదులు ఎన్నికలలో పోటీ చేయాలని సూచించారు.

సమావేశమైన ఆంధ్రప్రదేశ్ చిత్యం మిల్లుల యజమానుల సంఘం కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

భారతీయ జనసంఘం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 27

1951 సంవత్సరంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఎట్టి పరిస్థితులలోనూ మార్పు చేయకూడదనీ, అవసరమగు పాంతీకరణ అంశములను, ఇతర రాష్ట్ర ప్రభుత్వములచే కోర్కెలబడిన 21 వివాదాంశములకు సమాధానములతో గూడిన విజ్ఞప్తిపత్రాన్ని భారతీయ జనసంఘం అధ్యక్షుడు ఈనెల 24 వ తేదీన గుల్జారీ మిటీ యిచ్చటకు వచ్చినప్పుడు సమర్పించారు.

శ్రీయుతులు, లక్ష్మీరాజు నిరంజనరావు, జిల్లా జనసంఘం కార్యదర్శి బోను వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అప్పం శ్రీకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ వర్తకుల సంఘ కార్యదర్శి బాయిన అప్పారావుగార్లు ఇతర కార్యకర్తలు కలిసి ఈ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

'మంచి నాటకం'పై శ్రీ ఆమంచర్ల గోపాలరావు ప్రసంగం

విజయవాడ, జూన్ 27

స్థానిక రవీంద్ర లలిత కళాసమితి ఆధ్వర్యాన సమితి కార్యాలయంలో ఈనెల 25 వ తేదీ సాయంకాలం శ్రీ ఆమంచర్ల గోపాలరావుగారు "మంచి నాటకం" అనే విషయంపై ప్రసంగించారు.

సమితి అధ్యక్షులు శ్రీ శ్రీనివాస చక్రవర్తిగారు, శ్రీ గోపాలరావుగారిని శ్రోతలకు పరిచయం చేశారు.

శ్రీ గోపాలరావుగారు ఆటవిక జాతులనుండి నేటివరకు నాటకాలు, నాటకరంగం పొందిన పరిణామాలను వివరించారు నేటి సమాజ పరిస్థితులకు అనుగుణంగా నాటకాలు రచించవలసిన ఆవశ్యకతను వివరించారు.

శ్రీ కె. జనకేశ్వరరావుగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

24వ వార్డు కమ్యూనిస్టు కమిటీ సమావేశం

విజయవాడ, జూన్ 26

శ్రీ గుంటా రెడ్డియ్యగారి అధ్యక్షతన నిన్న ఇచ్చట 24 వ వార్డు కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్యసమావేశంజరిగింది. ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిర్ణయాలపై పట్టణ కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ యం. హనుమంతరావుగారు నివేదిక నిచ్చారు.

1951 నదీజలాల ఒప్పందాన్ని తిరుగతోడ రాదని కోరుతూ ఒక తీర్మానంచేశారు.

పార్టీ కమిటీ సభ్యులుగా శ్రీయుతులు లంకా గోవిందరాజులు, జి. గంగులు, కె. కొండలరావు గార్లను ఎన్నుకొన్నారు.

సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మిన పోతిరాజుగారుకూడా పాల్గొన్నారు.

లేఖలు

కిం

నాగార్జునసాగర్ కంట్రోలర్ సూపరింటెండెంట్ అక్రమ వైఖరి

కార్మికుల్లో తగాదాలు రెచ్చగొట్టే పద్ధతిని అరికట్టాలని చీఫ్ ఇంజనీర్‌కు లేబర్ యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

నాగార్జునసాగర్, జూన్ 26

నాగార్జునసాగర్‌లోపనిచేసే కంట్రోలర్ సూపరింటెండెంటు కార్మికులమధ్య చిలికలు సృష్టించి అనైక్యతను రెచ్చగొడుతున్నారని, ప్రత్యక్షంగా ఒక ప్రైవేటు కార్మిక సంస్థ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని, ఇలాంటి విచ్ఛిన్నకరధోరణిని అపుచేయాలని కోరుతూ నాగార్జునసాగర్ ఎంప్లాయీస్, లేబర్ యూనియన్ కార్యదర్శి శ్రీ లక్ష్మీదాస్ ఇటీవల ఒక పత్రికా ప్రకటనలో అధికారులను కోరారు.

శ్రీ లక్ష్మీదాస్‌గారి ప్రకటనలో ఇలా వున్నది.

"నాగార్జునసాగర్ జాతీయ ప్రాజెక్టు. సకాలంలో నిర్మాణం పూర్తి చేయడం కార్మికుల ప్రధాన కర్తవ్యం. ఈ కార్యక్రమాన్ని కార్మికులు చాలా ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు.

కాని కొందరు అధికారులు కార్మికుల్లో విభేదాలు సృష్టించి ముఠాలు ఏర్పరచడం విచారకరం. ఇలాంటి విచ్ఛిన్నకర ధోరణులకు కంట్రోలరు సూపరింటెండెంటు మౌనంగా నిలబడుగున్నాడు. ఎల్లప్పుడూ జాతీయ ట్రేడ్ యూనియన్‌కు ప్రోత్సాహం మిత్వడం, దాంతో సంబంధాలు కలిగివుండడమే గాక ఒక టెక్నికల్‌లోని కార్మికులకు, మరొక టెక్నికల్‌లోని కార్మికులకుమధ్య కక్షలు కల్పించేస్తున్నారు. ప్రజల నుండి బలవంతంగా డబ్బు వసూలు చేసి నాగార్జున సాగర్ ఎంప్లాయీస్, లేబర్ యూనియన్‌కు వ్యతిరేకంగా కథలు, బుర్రకథలు ఈ సూపరింటెండెంటు ఏర్పాటు చేస్తున్నారు.

ఆయన ఆదేశ సంఘ వ్యతిరేక చర్యలు ప్రోత్సహించడమేగాక, స్వయంగా చేయవలసిన ఉద్యానవనము చేతబాలను కంట్రాక్టర్లు తగ్గించినందుకు వ్యతిరేకంగా కార్మికులంతా విచ్ఛిన్నంగా పోవటం వదిలి ఈ సూపరింటెండెంటు విశాఖపట్టణం, పాల్వంచ కార్మికులంటూ కార్మికులమధ్య క్రొత్తవి విభేదాలను రెచ్చగొట్టాడు. ప్రభుత్వం కేటాయించిన గృహాల్లో కాంతియుతంగా ఘర్షణనున్న కార్మికుల పైకి ఇరువైపుల కార్మికులను ఎగదోశాడు. ఆవిధంగా కొట్లాట జరిపించాడు. ఫలితంగా కొందరికి గాయాలు కూడ తగిలాయి. ఆ విషయం ఆయనకు తెలుసు కేవలప్పటికీ ఇంతకంటే కూడ చేయగలడు. ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళనుండి ఖాళీ చేసి వెళ్లిపోవలసిందిగా దిగువకాలువలో నివసించే కార్మికులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇప్పటికే నోటీసులు ఇచ్చారు.

కార్మికులకు చేతి గృహనిర్మాణం చాలా నిదానంగా జరుగుతున్నది. ప్రత్యామ్నాయంగా మరో చోటు చూపించకుండా కార్మికులను ఇళ్ళనుండి వెళ్ళగొట్టడం చాలా అమానుషమంగా వున్నది.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడైన కంట్రోలర్ సూపరింటెండెంటు బహిరంగసభ ఏర్పాటు చేశారు. సభలో ఆయనకూడ పాల్గొన్నాడు. బుర్రకథ చెప్పాడు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ పైన, కడితర కార్మికులపైన బుర్రకథ రూపంలో మాట్లాడింది. బుర్రకథ దళానికి మరో అరవై రూపాయలు కూడ ఇస్తానని ఆశజూపి పంపించారు. ప్రైవేటు సంస్థలతో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకోవడం సక్రమ పరిపాలనా సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ఇలాంటి కార్యకలాపాలను ప్రభుత్వం నిలుపుదలచేయడం అవసరం.

ఇలాంటి చట్టవ్యతిరేకమైన, సంఘ వ్యతిరేకమైన కార్యకలాపాలపైన చీఫ్ ఇంజనీరు, అందుకు సంబంధించిన మంత్రి దర్యాప్తుజరిపించడం అవసరం. కార్మికులంతా శాంతియుతంగా, ఐక్యంగా వుండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలాంటి విచ్ఛిన్నకర, సంఘ వ్యతిరేక చర్యలను ఎదుర్కొనవలసిందిగా కోరుతున్నాను."

కమ్యూనిస్టు కార్యకర్తల మృతి

పెనుగొండ, జూన్ 26

కణుకుతాలూకా నిడదవోలు కమ్యూనిస్టుపార్టి శాఖకార్యదర్శి శ్రీ కంటిపాటి వాడపల్లిగారు జ్వరముచే జూన్ 21 న చనిపోయారు. వీరు గత 10 సంవత్సరముల నుండి పార్టీ సభ్యులుగా ఉన్నారు. వయసు 40 సంవత్సరములు. వీరి నిర్యాణం గ్రామ కమ్యూనిస్టు పార్టీశాఖ తన శోకాన్ని వ్యక్తం చేసింది.

* * *

కణుకు తాలూకా పెనుగొండ కమ్యూనిస్టుపార్టీ శాఖ సభ్యులు శ్రీ కొండ వీరంగట్టిగారు జ్వరముచే చనిపోయారు. గత 15 సంవత్సరముల నుండి వీరు ప్రజానీకపు సేవలో వున్నారు. వీరి పెనుగొండ కమ్యూనిస్టుశాఖ తన శోకాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ పులిపాటికి సన్మానం

తెనాలి, జూన్ 26

సుప్రసిద్ధ ఆంధ్రనాటకకళాకారుడు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు గారికి తెనాలి జనతా ఆర్ట్సు థియేటర్ వారు వారి ద్వితీయవార్షికోత్సవ సందర్భంగా ఇటీవల సన్మానం చేశారు. కాకినాడలో జరిగిన ఈ సన్మాన సభకు శ్రీ నందిపాటి వెంకట సాయిబాబాగారు అధ్యక్షత వహించారు. శ్రీ డి. సాంబశివరావుగారు శ్రీ వెంకటేశ్వర్లుగారికి సన్మాన పత్రం సమర్పించారు. జనతా ఆర్ట్సు థియేటర్ వారు రజత పాత్రతో, శాలువతో శ్రీ వెంకటేశ్వర్లుగారికి సన్మానం చేశారు.

పిన్నట శ్రీ ముదిగొండ లింగమూర్తి, శ్రీ జూలూడి యజ్ఞనారాయణ, శ్రీ గుండ్లపల్లి కుటుంబరావుగార్లు శ్రీ వెంకటేశ్వర్లుగారి నటనా పాటవాన్ని కొనియాడుతూ మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర్లుగారు, శ్రీ వి. వి. గోపాలస్వామి, స్థానం నరసింహారావు గార్లు సందేశాలు చదివారు.

సభాధ్యక్షులు శ్రీ డి. సాంబశివరావుగారు అధికదనమల తెలిపారు.

పిన్నట ఆచార్య ఆత్రేయ రచించిన 'భక్తజయం' అనే నాటకాన్ని జనతా ఆర్ట్సు థియేటర్వారు ప్రదర్శించారు.

శ్రీ వెంకటేశ్వర్లుగారిని ఆ ఉదయం సుంకర జాయాధ్యాయులతో పట్టణ వీధులలో ఊరేగించారు. (వి. వి.)

లైబ్రరీ అధారిటీకి పల్నాడు ప్రతినిధి

గురజాల, జూన్ 26

గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకి జూన్ 30 న జరగవున్న ఎన్నికల్లో పల్నాడు తాలూకా అభ్యర్థి శ్రీ కొంగర సైదయ్యను గారిని బ్రాహ్మణిస్తున్నారు:

గుంటూరు జిల్లాలో పల్నాడు తాలూకా చాలా వెనుకబడ్డ ప్రాంతం. గ్రంథాలయముల విషయములో ఎంతో వెనుకబడ్డ ప్రాంతము. సుమారు రెండు లక్షల జనాభాతో, 90 పంచాయితీలు గల పల్నాడు తాలూకాలో మూడు గ్రంథాలయములు మాత్రమే నున్నవి. అవికూడా కొద్ది పుస్తకములతో మాత్రమే నిర్వహింపబడుచున్నవి.

ఈ విషయములనుబట్టి పల్నాడు తాలూకాలో గ్రంథాలయముల కొరత ఎంతగా కనపడుచున్నది. లోకల్ గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకమిటీ ప్రతినిధిగా యున్నకొనవలసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గమిడి రోశయ్య గత ఆరుసంవత్సరములుగా పల్నాడు తాలూకాలో ప్రస్తుతము చాలా స్వల్ప సంఖ్యలో నున్న గ్రంథాలయముల అభివృద్ధికి గాని, నూతన గ్రంథాలయముల స్థాపనకు గాని చేసిన కృషి శూన్యమని అందరికీ విదితము.

కనుక యిట్టి పరిస్థితులలో జూన్ 30 న గుంటూరుజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ కమిటీకి రుద్దుకలు జరుగుచున్నవి. పల్నాడు తాలూకావుండి ఒక అభ్యర్థిని యున్నకొనవలసి వున్నది. పల్నాడు తాలూకావుండి యున్నకొనవలసిన స్థానానికి ఒక అభ్యర్థిగా నేను పోటీచేయుచున్నాను.

కావున యీయెన్నికలలో రహస్య విచేదములతో నిమిత్తం లేకుండా పల్నాడు తాలూకా పంచాయితీల అధ్యక్షులందరు నన్ను బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

హాస్టలు విద్యార్థుల భోజన గ్రాంటు పెంపుదల అవశ్యకత

నెలకు కనీసం ఇరవై రూపాయలైనా చేయాలని ముఖ్యమంత్రికి శాసనసభ హరిజనసభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 26

ప్రభుత్వ సహాయంతో ప్రైవేటు వ్యక్తుల మేనేజిమెంటు కింద నిర్వహించబడే హాస్టళ్ళలో నివసించు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఇచ్చే నెలసరి భోజన గ్రాంటును 15 రూపాయలనుండి కనీసం ఇరవై రూపాయలకైనా పెంచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి శాసనసభలోని హరిజన సభ్యుల సంఘం, హాస్టళ్ల మేనేజర్ల మహాసభ జటివల ఒక విజ్ఞప్తి పత్రాన్ని పంపాయి

ముఖ్యమంత్రికి అందచేసిన ప్రకటనలో వారిలా తెలియజేశారు.

"ప్రభుత్వ సహాయంతో నడిపే హాస్టళ్ళలోని విద్యార్థుల గ్రాంటు రేటు స్కాలర్‌షిప్ ఒక్కొక్కరికి ప్రస్తుత మిస్తున్న 15 రూపాయల నుండి 25 రూపాయలకు పెంచవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ హరిజన, గిరిజన, తదితర వెనుకబడ్డ కులాల విద్యార్థులందరు ప్రభుత్వం చేతుల్లో బాధలపడాలో ఆర్తధ్యానంగా వున్నారు.

హరిజన సంక్షేమ పద్దులపై జరుగిన చర్చ సభలో చర్చ జరిగినప్పుడు హరిజన సభ్యులందరు గ్రాంటును 15 నుండి 25 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రాంటును పెంచుతామని, జూలై నుండి అమలు జరుపుతామని గత మార్చినెల 14 న జరిగిన మీరు హామీయిచ్చారుకూడా.

ప్రభుత్వంహామీయిచ్చినప్పటికీ, అధికారుల మూలంగానూ బోర్డింగు గ్రాంటును 15 నుండి కనీసం 20 రూపాయల వరకైనా పెంచాలని మేము కోరుతున్నాము. హరిజన, గిరిజన, వెనుకబడ్డ కులాల వారి ఆశలు నిరాశలు చేయరని ఆశిస్తున్నాము."

సభలు - సమావేశాలు

గుంటూరు జిల్లా సంతమాగులూరు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం జూలై 1 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కోటంనేనివారి పాలెంలో జరుగుతుంది.

* * *

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యనిర్వాహక సమావేశం జూన్ 30 వ ఆదివారం 11 గంటలకుండి గుంటూరులో జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో జరుగుతుంది.

లండన్ మనోవ్యాధుల చికిత్సా కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 26

ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల నుంచీ మనోవ్యాధుల చికిత్సా నిపుణులు ఎప్పుడో ఒకప్పుడు పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణకోసం లండన్ ఆస్పత్రికి వస్తూంటారు. 18 వ శతాబ్దములోనే మతిభ్రమించినవారి కేంద్రముగా ఇది ఏర్పడింది. ఇప్పుడు దీని పేరు లండన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రి - ఇది లండన్ విశ్వవిద్యాలయంలో భాగము.

లండన్‌లో జనసమ్మర్దం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో కొన్ని ఎకరములతో ఉన్నది మాడ్‌స్లీ హాస్పిటల్. పరిశోధనలు చేసి, రోగులకు వైద్యం చేయడానికి పట్టే వైద్యులపైన ఆధారపడి ఉంటుంది ఈ ఆస్పత్రి. కృషి. యూరప్‌లోనూ, కాలిఫోర్నియాలోనూ ఇటువంటి ఆస్పత్రులున్నింటిలో ఇదే ప్రత్యేకమైనది. లండన్ విశ్వవిద్యాలయంలో భాగమైన తరువాత 60 విశేషాల విద్యార్థులు ఈ కేంద్రంలో శిక్షణ పొందారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రీలో వున్నది మాడ్‌స్లీ హాస్పిటల్. ఈ ఆస్పత్రి ఏర్పడి 50 సంవత్సరాలయింది అంత ఎక్కువేమీ కాలేదు. 1948 లో ఈ ఆస్పత్రిని బ్రిటిష్‌లో జాతీయ ఆస్పత్రులలో ఒకటైన బెథెల్ హోమ్ రాయల్ హాస్పిటల్‌లో కలిపేశారు. 18 వ శతాబ్దం నాటికి బెథెల్ హోమ్ హాస్పిటల్‌ను ఆ రోజులలో దానిని "పిచ్చివాళ్ళ కేంద్రం" అనేవారు. చికిత్స యేమీ ఉండేదికాదు. అక్కడి పిచ్చివాళ్ళను మాంచి దాతిళం జాలిపడి నిరాశములు ఇచ్చేవారు. అటు తరువాత మానసిక వ్యాధులకు- భ్రమణ పిచ్చివంటి వాటికి-అనువైన చికిత్సా విధానం రూపొందిన తరువాత 19 వ శతాబ్దంలో-యీ వ్యాధుల చికిత్సా విధానాలలో శిక్షణ కేంద్రముగా దానిని గుర్తించడం జరిగింది.

ఇప్పటికీ ఈ కేంద్రమునకు ప్రపంచమంతటినుంచి అధ్యాపకులు వస్తూనూంటారు. తమ అనుభవ పరిజ్ఞానం విద్యార్థులకు అందజేస్తూంటారు. పిచ్చివాళ్ళ పాశ్చాత్యదేశాలవారిగా, మరో ప్రాంతము వారిగా పిచ్చి ఎక్కడానికి కారణాలు, చికిత్సా విధానాలూ ఒకటే. కనుక ఈ కేంద్రంలో జరిగే కృషి ప్రపంచమంతటికీ ఉపయోగపడుతుంది.

ఈ కేంద్రములో- శిక్షణ పొందే అధ్యక్షులు మానసిక వ్యాధులకు చికిత్స చేసే ఇతర ఆస్పత్రులకు వెళ్ళి అక్కడి పద్ధతులను తెలుసుకునే సౌకర్యంకూడా ఉంటుంది.

మద్రాసు ప్రభుత్వ పిచ్చి ఆస్పత్రి అసిస్టెంట్ సర్జన్ డాక్టరు ఓ. సోమసుందరం ఇప్పుడు ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు. చికిత్స తరువాత బ్రిటన్‌లో పిచ్చివారిని గురించి తీసుకొంటున్న జాగ్రత్తలు తమకు చాలా నచ్చినవన్నారు శ్రీ సోమసుందరంగారు. పిచ్చివాళ్ళు అణచివుంచకుండా చాలా జాగ్రత్త తీసుకుంటారు. వ్యాధి బయటింటిలో పిచ్చి ప్రమాదకరంగా! ఆ వ్యాధిని వయం చేయడంలేదు కొన్ని మానవ జీవన ఉంటుంగా?

టడ్వాల్ రీగర్డ్రింగ్ కార్మికుల సమావేశం

గదగ్, జూన్ 26

టడ్వాల్ రీగర్డ్రింగ్ కార్మికుల సమావేశం ఇటీవల టడ్వాల్ రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగింది. ఈ సభ దక్షిణరైల్వే ఎంప్లాయీస్ గదగ్ శాఖ ఆధ్వర్యానవేర్పాటైంది. సభకు వాలుగురు కండలవుంది ఉద్యోగులు హాజరైనారు.

శ్రీ మొహిద్దీన్ సాహెబ్ సభకు అధ్యక్షత వహించారు. గదగ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. టి. మోహన్‌సింగ్, టి. కె. కృష్ణమాచారియర్, పి. ఆర్ మూర్తి, యం. భరతం, రామస్వామి, పి బులరెడ్డి, డాక్టరు పాలాల్‌లు సభలో ప్రసంగించారు.

రీగర్డ్రింగ్ కార్మికులను పనినుండి తొలగించేటప్పుడు పాటించాల్సిన చట్టాన్ని దృష్టిలో వుంచుకోవాలని వక్తలు అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

కార్మికులను పనినుండి తొలగించడంలో అవినీతిని, లంచమును తగ్గించడానికి సీనియారిటీ ప్రకారం కార్మికులను తగ్గించాలని అధికారులకు సూచనలు సభలో చేశారు.

రాజమండ్రి జీవకారుణ్య సంఘానికి విరాళం

రాజమండ్రి, జూన్ 26

రాజమండ్రికి చెందిన గౌతమీ జీవకారుణ్య సంఘం నిర్వహించుకున్న మానవ కారుణ్య కార్యక్రమాలకు మెచ్చుకొని లండన్‌కు చెందిన బార్క్లే బ్యాంక్ ఆ సంఘానికి 150 పౌండ్లు (1998 రూపాయలకుపైగా) విరాళం మిచ్చింది.

150 పౌండ్లు విలువగల చెక్కు కొద్ది రోజులకిందటే బ్యాంకు పంపించిందని జీవకారుణ్యసంఘ కార్యదర్శి శ్రీ ఎం. అరవిందం పత్రికలకాలో తెలియజేశారు. (వి. వి.)

జెకోస్లావాకియాలో దంతవైద్య సౌకర్యం

ప్రాగ్, జూన్ 25

దంతవైద్యానికి పట్టడు కర్చుకుంటే ఎవరైనా కొంచెం భయపడుతుంది. దంతవైద్యుని గదిలోకి వెళ్ళగానే ఒక విధమైన భయం కలుగుతుంది. అది ఫలానా విధంగా వుంటుందని చెప్పలేం. అర్థరాత్రపరమైతే తప్పక డాక్టరు వద్దకు వెళ్ళము, కాబట్టి భయపడుతుంది. ఈ భయాన్ని పోగొట్టుకోవడమెలాగ?

దంతవైద్యం జరిగేటప్పుడు నొప్పి లేకుండా చేయడానికి ఒక పరికరాన్ని తయారుచేయడమెలాగని ఇంజనీర్లు, టెక్నిషియన్లు చాలా పరిశోధనలు చేశారు. జెకోస్లావాకియాలో వైద్యులు ఈ సమస్యను ఇంకొకవిధంగా పరిష్కరించాలనుకున్నారు. వారు వ్యాధినిరోధక చర్యలకు అనుగుణమైన చర్యలు తీసుకున్నారు. గత ఏడేళ్ళలో ఒకటి రెండు సంవత్సరాలు తప్ప ప్రజలపై వ్యాధినిరోధకచర్యలు తీసుకోబడ్డాయి. ఈ ప్రజలలో 20 లక్షల మంది పాలలు, పశు యాతనలు, రక్తాలు, గర్భకణములు, పృష్ఠులకు సంబంధించిన అనారోగ్యకర ప్రభావానికి గురి అయిన కార్మికులు తమ రోగులకు పట్టారు.

పిల్లల దంతాలపట్ల శ్రద్ధతీసుకోవడం వల్ల సత్ఫలితాలు కలిగాయి. పిల్లలకు తియ్యని దంత పరీక్ష జరుగుతుంది. పట్టు ఏ మాత్రం తుచ్ఛిన్నా కూడాలంలో కమ్ నొప్పి, కెంటనే చికిత్స చేయబడుతూంది. కాబట్టి పెద్ద కేసులు బాగా తగ్గిపోయాయి.

పాలల దంతాల విషయంలో శ్రద్ధ తీసుకోవడంవల్ల పళ్ళ యాతనలు, దంతాల పరిస్థితి చాల బాగుపడింది. 1951 లోని నవ యువకుల దంతాలలో పోల్చితే, పాఠశాలల్లో తగు శ్రద్ధ తీసుకోబడడంవల్ల 1957 లో యువకుల దంతాలు, 15 - 19 ఏళ్ళ మధ్య వయస్సుగలవారిలో దంతాలు పుచ్చిపోవడాలు సగటున 6 నుండి 18 తగ్గిపోయాయి.

1957 నుండి పిల్లలందరికీ దంత వ్యాధులకు డిస్పెన్సరీలలో వైద్యం చేయబడుతుంది. పిల్లలకు ఉచితంగా సప్లయి చేయబడే ఆర్థోడాంటిక్ పరికరాల సంఖ్య 1945-48 లో పోల్చితే 1000 రెట్లు పెరిగింది.

దేశంలో దంతవైద్యుల సంఖ్య బాగా ఎక్కువైంది. 1945కు పూర్వం దంతవైద్యులు చాల తరక పట్టణాల్లోనే వుండేవారు. మొత్తం దంతవైద్యులలో నాల్గవ వంతు మంది ప్రాగ్‌లోనే వుండేవారు. కేవలం ఒకటి రెండు జిల్లాలలో నాల్గవ వంతు జిల్లాలలో ప్రతి 80,000 మంది ప్రజలకు ఒక దంతవైద్యుడు చొప్పున వుండేవాడు. మొత్తం జిల్లాలలో మూడవవంతు జిల్లాలలో దంతవైద్యులే వుండేవారు కాదు. అయితే కేవలం ఏమంటే! దంతవైద్యులు లేని జిల్లాలంటూ లేవు. 1959 లో ప్రతి 2875 మంది ప్రజలకూ ఒక దంతవైద్యుడు చొప్పున వున్నాడు. 1946 లో చెకోస్లావాకియాలో నోటికి సంబంధించిన వైద్యం చేసే కేంద్రాలు 177 వుండేవి. అలాంటివి పన్నెండేళ్ళ తరవాత 2600 కేంద్రాలు అయ్యాయి.

దంతవైద్య చికిత్సాసౌకర్యాలు బాగా ఎక్కువయినవి. గతంలో బహుకొద్దిమందికిమాత్రమే చికిత్స లభించేది ఇప్పటికి సంవత్సరాల్లో ప్రతి కొయినికీ యీ సౌకర్యాలు అందుబాటులో వున్నాయి. 1959 లో నోటికి సంబంధించిన వైద్యకేంద్రాలలో సుమారు 2 కోట్ల 50 లక్షల మంది రోగులు వైద్య చికిత్స పొందేవారు ప్రభుత్వం ఇస్తున్న ఆరోగ్య రక్షణ సౌకర్యాలలో అయిదవదంతవైద్య సౌకర్యాలు.

కాబట్టి చెకోస్లావాకియాలో దంతవైద్యులకు చేతినిండా పనివుంది. వారి గదులు రోగులతో కిటకిటలాడుతూ వుంటాయి. ఇది పెద్ద పట్టణాల్లో మాత్రమే కాదు. పల్లెటూరి పందలకొద్దీ దంతవైద్యులు వున్నారు. ప్రతి ఫ్యాక్టరీ ఆరోగ్యకేంద్రంలోనూ ఒక దంతవైద్యశాల వుంటుంది. ఆరోగ్యరక్షణ సక్రమమైన పద్ధతిలో జరుగుతూంది. వివిధ వైద్యశాఖల మధ్య సన్నిహిత సంబంధమున్నది దంతవైద్యం ఉచితం.

చెకోస్లావాక్ జాతీయ ఛీమాతల్లకు అనే లాభాలలో, జనాభాలోని 91 శాతానికి దంతవైద్యం ఉచితంగా లభించడం కూడా ఒకటి.

పై చర్యలన్నిటిమూలంగా దంత వ్యాధులు బాగా తగ్గిపోతున్నాయి.

దంతవైద్య, దంతాల ఆరోగ్యరక్షణ ఇంకా బాగా అభివృద్ధి పొందుతుందని కాబట్టి మన్మంచి యాతనలులేని మేము భయపడకుండా ధైర్యంగా హుషారుగా డాక్టర్ వద్దకు వెళ్ళాము

ఆగస్టు 14 లోగా చక్కెర వేతనసంఘసిఫార్సులఅమలు

పంచదార ఫ్యాక్టరీల కార్మికులు తీసుకొనవలసిన జాగ్రత్తలు

విజయవాడ, జూన్ 26

ఆల్ ఇండియా కిసాన్ సభ (విజయవాడ) వారు ఇలా ప్రకటిస్తున్నారు:

ఈ నెల 20 వ తేదీన హైదరాబాదులో చక్కెర వేతనసంఘ త్రైపాక్షిక సమావేశం జరిగింది. వేతనసంఘం సిఫార్సులు ఆగస్టు 1 నుండి 14 వ తేదీలోగా అమలుపరచాలని, యీ సిఫార్సుల ప్రకారం 1960 నవంబరు నుండి కార్మికులకు రావల్సిన మొత్తములను ఆగస్టు 1 నుండి 14 వ తేదీలోపల యిచ్చివేయాలని నిర్ణయించి బడింది.

కార్మికులకు ఏయే గ్రేడులు వుండేది వివరములతో జాతీయ నోటీసులు కార్మికులకు, లేబరు కమీషనరుకు జూలై 31 వ తేదీలోగా అందజేయాలని అంగీకరించబడింది. కార్మికులకు గ్రేడులు వుండే విషయంలో యజమానుల నోటీసులు సక్రమంగా సరిగాలేని కార్మికులవిషయం తరిగి మహాసభ చర్చించి సరిచేయగలదని నిర్ణయించబడింది. వేతన కార్మికులలో నిష్ణాతులకు, అర నిష్ణాతులకు అక్షరాస్యులకు వేతనాలలో తేడాలున్నాయి అనుకూలించే విధంగా నిర్ణయించబడింది. అయితే యీ తేడాలున్నా అక్షరాస్యులు కాముగోలో కార్మికులకు అందజేయాలని యూనియన్లు కోరాయి. యజమానులు వేతనాలలో యిచ్చవలసున్నారు. ఈ విషయమై మరో సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని అంగీకరించారు.

కాబట్టి నోటీసులు అందిన ప్రతి కార్మికుడు తన గ్రేడు సక్రమంగా వున్నదీ లేనిదీ, వేతనసంఘం సిఫార్సుల ప్రకారం న్యాయం జరిగిందీ లేనిదీ పరిశీలించుకోవలసి వుంది. నోటీసులు అందని కార్మికులు ముఖ్యంగా పంచదార మరాకార్మికులు, డైలీ కూలీలు, కాంట్రాక్టు పనివారు పంచదార ఉత్పత్తి క్రమంలో పాల్గొనే వారందరూ తమతమ యూనియన్లకు తెలియజేయండి. నిష్ణాతకలవారికి కార్మికులు తమ గ్రేడు సక్రమంగా నిర్ణయించిందీ లేనిదీ పరిశీలించుకోవలసి వుంది. అన్యాయంజరిగిన ప్రతికార్మికుడు తమ విషయం యూనియన్లకు తెలియజేయండి.

ఈ విషయాలన్నీ యూనియన్ తరఫున ప్రభుత్వదృష్టికి, త్రైపాక్షిక సమావేశ దృష్టికి తీసుకువచ్చి న్యాయం కోరడం జరుగుతుంది. కార్మికులకు ఎట్టి అన్యాయాలు జరగకుండా, సక్రమంగా సిఫార్సుల అమలుజరిపించుటకు కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్మికులు ఆశలవుంది విధంగా పనిచేయాలని యూనియన్ విజ్ఞప్తి చేస్తోంది.

శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రదేశ సంచారం ఒక నీటిబుడగ!!

తెనాలి, జూన్ 26

తెనాలిపట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి అమృతయ్యగారు ఆంధ్రలో శ్రీ సంజీవరెడ్డి పర్యటనపై యిలా వ్రాస్తున్నారు:

ఇటీవల అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్రదేశంలో ప్రధాన జిల్లాల్లో సంచారం చేశారు. కాబినెట్ కాన్ఫరెన్సు మంత్రులనూడా తిరిగారు.

కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ సంజీవరెడ్డిగారు, తన పదవికి తగిన ఉపన్యాసాలు చేయలేకపోయారు. ఈయనకు భారతదేశంలోని పరిస్థితులపైనాని, తన స్వంతరాష్ట్రంలోగల పరిస్థితులపైనాని ఆయన చెప్పదగిన విషయాలు ఏమీ చెప్పలేకపోయారు.

ఈయనకు ఆంధ్రదేశంలో స్వయం సాయంపైనే జీవించే అశేషజనులుండగా నిరుద్యోగంలో అలమటించుతున్నారు. వస్త్రపుల ధరలు పెరిగి జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయినది.

గ్రామాలనుండి వేలకొలది ప్రజలు పరిహారపు పట్టణాలకు పరుగెడుతున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలోనూడా ఆంధ్రదేశానికి చెప్పతగిన పరిశ్రమలు అభివృద్ధి జరగలేదు. కనీసం మూడవ ప్రణాళికలోనైనా అలాంటి అవకాశంవుంటే ఆశ కన్పించుతుంటేదు.

తాను ముఖ్యమంత్రిగా వుండే కాలంలో కొత్తగూడెంలో కలపెట్టిన ప్రభుత్వ ఎరువుల ఫ్యాక్టరీలాంటివి నూడా, ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టటం జరిగినది. ఆంధ్రదేశంలోగల అన్ని గ్రామాల్లో ఒక అంతరంగికమైన కల్లోలాన్ని తన పార్టీ పాలకులు ప్రవేశపెట్టారు. గ్రామ - గ్రామాన తన కాంగ్రెసు పార్టీలో రెండు ముఠాలు, కొందరు మంత్రులు ఒక పక్షం-మరి కొందరు మరోపక్షం. ఇలా కాంగ్రెసు పార్టీలో రెండు పక్షాలు, గ్రామాల శాంతిని భంగపరచేస్తున్నాయి. ప్రతి చిన్న విషయంలోను తగాదాలు పెట్టుకొని శాంతి భద్రతలకు ఆటంకంగా, ప్రభుత్వోద్యోగుల విధి నిర్వహణలో తగ్గాం గర్జించుకొంటూలంచగొండితనం, సామదాయకమైన ప్రజాధన దుర్వినియోగం జరగకపోయి - గ్రామాల శాంతిని నులివెచ్చేశారు ఇవన్నీ కాంగ్రెసుపాలకులు, వారిపార్టీ కార్యకర్తలు గ్రామాల్లో అంతర్కలహాలు కలుతత్వాలు, పనిగట్టుకొని సాగించుకుంటూ, ఉగ్రవాద - అవినీతి, కుట్రలు - సంకుచిత భావాలకు నిలయాలుగా, గ్రామాలను తయారు చేశారు. గ్రామాల్లో విషవాతావరణం, ఉదారభావాలు, సమిష్టిపని ఎంతగానో కన్పించకుండాపోయి అధికార వికేంద్రీకరణ పేరుతో ప్రవేశపెట్టిన పంచాయితీ పరిపాలనలోనూ, ఎన్నికల్లోనూ జరిగిన, జరుగుతున్న అక్రమాలు కొద్దో మొద్దో మారినవి.

కాంగ్రెస్ మంత్రులుగానీ కాంగ్రెస్ కార్యకర్తలుగానీ, కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యానికి కాక - తమ ముఠా తత్వాల ప్రాబల్యానికి అధికారాన్ని విచక్షణా రహితంగా ఉపయోగించి ప్రజా జీవితం కలుషితం చేస్తున్నారు.

ఒకవైపు ఇలాంటి పతనమైన విధానాలు అమలు జరుగుతూంటూ, వీటిని గురించి - కాంగ్రెస్ ప్రతిష్ఠను గురించి, ప్రజల ఎదలు పాలకుల పార్టీనా, సోషలిస్టు అనేక పాలకులకు అవకాశాలు, అనవకాశాలను గురించి, పార్టీలో తీవ్రమైన అంతరంగిక పోరాటం - ఆత్మ విమర్శన జరుగుతూ తాము పాలుపడటం, తమ పార్టీ పాలనలో మార్గాలు ఆలోచించుకోవడం మాని, శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్రదేశంలో, అక్కడక్కడ కమ్యూనిస్టుపార్టీపై-అనేక అభాండాలు వేస్తూ తన ప్రధాన ఉపన్యాసాలన్నీ చేశారు.

శ్రీ సంజీవరెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీపై చేసిన విమర్శ ఒకటి మిగిలిన అన్ని విషయాలపై ఆంతరంగికమైన అన్ని విషయాలపై ఉన్నాయి. కమ్యూనిస్టుపార్టీ శక్తులు బలపడకుండా, పైకి రాకుండా పుట్టకుండా, ఇది పార్టీపై కొత్తగా చేసే విమర్శన ఏమీలేదు. క్రిందటి ఎన్నికల్లో మూస్తూ ఏకైక్షణ్ని ప్రచారం చేశారు ఈసారి పెకింగ్ ఏకైక్షణ్ని ప్రచారం చేస్తారు, అంతే.

శ్రీ సంజీవరెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీపైనే ఈ ప్రచారాన్ని ఎంతగా నిలువివ్వాలో ప్రజలకు తెలుసు.

కాని తన స్వంతపార్టీ, జాతీయ సంప్రదాయాన్ని, కాంగ్రెస్ పేరు, ప్రతిష్ఠలను మరిచిపోయేస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేసుకొంటూ, ప్రజల దృష్టిలో అపహాస్యం పాలవుతూ, పతనమవుతుండగా దాన్ని ఏమైనా కాపాడుచేసుకోవాల

నికృష్ట పరిస్థితులే సమ్మెలకు కారణం

గని కార్మికులసభలో శ్రీ డాంగే ఉద్ఘాటన

రాబర్ట్సన్‌పేట, జూన్ 27

జీవించడానికి అవసరమైన కనీస వేతనాలనుసహితం ఇవ్వకుండా అడేపనిగా నిరాకరించడం మూలంగానే కార్మికులు తెగించి సమ్మెలకు దిగవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ ఎ డాంగే శుక్రవార ఉద్ఘాటించారు.

ఇలాంటి పరిస్థితి ప్రయివేటు రంగంలో నిర్వహించబడుతున్న పరిశ్రమలలోనే గాక ప్రభుత్వ రంగంలో వున్న పరిశ్రమల్లో కూడా కొనసాగుతున్నదని శ్రీ డాంగే అన్నారు.

మొన్న శుక్రవారంనాడు ఆంధ్ర కృష్ణా పేటలో గని కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డాంగే యింకా ఇలా అన్నారు.

ప్రభుత్వ యాజమాన్యాన నిర్వహించబడుతూ, జాతీయ ప్రాధాన్యత గలిగిన రూర్కెలా, దుర్గాపూర్, భిలాయ్ ఉక్కు కర్మాగారాల్లోనూ, భోపాల్‌లోని భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలోనూ ఇంతవరకూ ఒక శాశ్వతమైన జాతీయ స్కేలుకూలీని, క్రమంగా జీతాలను చెల్లించే పద్ధతిగాని లేకపోవడం అత్యంత శోచనీయమైన విషయం.

ప్రభుత్వం క్రిందనున్న కార్మికులే తమ కష్టాల నివారణకు సమ్మెలకు దిగవలసిన పరిస్థితి వున్నప్పుడు, ఇతర పారిశ్రామిక సంస్థల్లో కార్మికులపట్ల ప్రభుత్వం సానుభూతి వైఖరిని కలిగి వుండక పోవడంలో ఎలాంటి ఆశ్చర్యం వుందనవసరంలేదు.

ప్రధానమైన, విలక్షణమైన పరిశ్రమలను జాతీయం చేయాలనేదే కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తల విధానమని శ్రీ డాంగే పునరుద్ఘాటించారు. విదేశ పెట్టుబడిదారుల దోపిడీనుండి దేశాన్ని విముక్తి చేయాలంటే ఇది ఒక్కటే మార్గం కాబట్టి కమ్యూనిస్టుపార్టీ అనివార్యం యిస్తున్నదన్నారు.

అంతకుముందు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్ ప్రసంగిస్తూ కార్మికవర్గంలో మరింత విద్య తమ పెంచాలని ఉద్బోధించారు. ట్రేడ్‌యూనియన్ల బలోపేతమే కార్మికుల సమస్యలకు పరిష్కారం అని ఆమె అన్నారు.

సమితి బలంద్వారానే కార్మికులు తమ హక్కులను సాధించుకోగలరని, యజమానులదయాదాక్షిణ్యాలపై ఆధారపడితే కష్టపడి పనిచేసే జనం శూన్యహస్తులని ఆమె హెచ్చరించారు.

అందువలన కార్మికులు తమ హక్కులను సాధించుకోవడానికి తమపోరాటాన్ని కొనసాగించవలసిందేనన్నారు.

కేరళ కాంగ్రెస్ కూటమి భవిష్యత్

1965 నాటికి ఎలాగూ అంతమవుతుందని కాంగ్రెస్ అధికార పత్రికలో వ్యాసం

తిరువనంతపురం, జూన్, 26

ప్రస్తుతం కేరళలో కొనసాగుతున్న కాంగ్రెస్ – పి. ఎస్. పి – ముస్లింలీగ్ కూటమి ఎట్టి పరిస్థితులలోనూ 1965 నాటికి అంతమవుతుందని కేరళ కాంగ్రెస్‌కమిటీ అధికార పత్రిక "కాంగ్రెస్ బులెటిన్"లో నేడొక వ్యాసంలో స్పష్టం చేయబడింది.

ఈ దృష్ట్యా, తమ ప్రయోజనాల రక్షణార్థం మత ప్రాతిపదికన శాసన ప్రభుత్వం అవసరమా లేదా, మత ప్రాతిపదికపై ముస్లింలు సంఘటితం కావడం అట్టి శాసన వ్యవస్థాభివృద్ధికి ఎంతవరకు దోహదం చేస్తుంది అన్న విషయమై ముస్లింలీగ్ క్రిందనున్న ముస్లింలంతా పరిశీలించాలని ఆ వ్యాసం సూచించింది.

మిశ్రమ మంత్రివర్గంలో తమకొక స్థానం కావాలన్న తమ కోర్కెను వదలుకోవడానికి లీగ్ చేసుకున్న నిర్ణయమూ, స్పీకర్ ఎన్నిక విషయంలో లీగ్ నాయకుడు లీగ్‌కు రాజీనామా యివ్వడమూ లీగ్‌కు రాజకీయ గుర్తింపులభించడానికి దారితీసిందని ఆ వ్యాసంలో వుంది. కేరళ బయట తనకు లభించిన ఈ గుర్తింపును లీగ్ ఉపయోగించుకోవానికి ప్రయత్నిస్తోందని, ఫలితంగా హిందూ మత తత్వవాదుల ప్రభావం హెచ్చిందనీ అందులో వుంది.

కేరళక్షేమాన్ని కోరుకునే ప్రతి ఒక్క ముస్లిం మతతత్వం కేరళంకంటూ మత శక్తులను సంఘటితంచేసే శక్తిగలదనీ, దాని ఫలితంగా దేశంలో లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థానిర్మాణానికి, సోషలిస్టు 'తరహా సమాజ' నిర్మాణానికి లక్ష్యాలను దెబ్బతీస్తుందని ఆ వ్యాసం చెప్పింది.

అమెరికాతో పోటీలో రష్యా ముందంజ

కృశ్చేవ్ వివరణ

మాస్కో, జూన్ 26

1970 లో అమెరికాను సోవియట్ యూనియన్ అందుకోలేకుండాని అమెరికా శాస్త్రజ్ఞుల పరిశీలన జరిపి ఆ ప్రభుత్వానికి నివేదించారని ప్రధాని కృశ్చేవ్ చెప్పారు. కాముకూడా అదేవిధంగా అంచనావేశామని దీనితో అమెరికా శాస్త్రజ్ఞులు ఏకీభవిస్తున్నారని ఆయన చెప్పారు.

బల్గేరియా రాజధాని సోఫియాలో కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ, కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు. "ప్రపంచంలో అమెరికాతరువాత అగ్రస్థానం సోవియట్ యూనియన్‌దే. పరుగు పందెంలో మొదటి బహుమతి పొంది కృతార్థ్యంలో ప్రవేశించిన ఆటగాడివలె అమెరికా ఉంది. సంతోషించే ఇతరపోటీదార్లు ఇప్పుడు కృతార్థుణ్ణి వెంట తరుముతూ ఉన్నారు. ఈ పోటీలలో అమెరికా వారిని అప్పుడే మనం సమీపించాం. ఇంకా ముందుకుపోయి 'మిత్రుణ్ణి వెంబడించండి, అందుకున్నాం, మీకోసం మిత్రుణ్ణి హెచ్చించండి, లేకపోతే మిత్రుణ్ణి అధిగమిస్తాం' అని అమెరికాతో చెప్తాం." (హర్షధ్వనులు.)

కిక్కిరిసి పనిచేయాలని ఉద్బోధిస్తూ కృశ్చేవ్ ఇలా అన్నారు.

కేరాబ్దాలపాటు మనకల కమ్యూనిస్టు వ్యవస్థమనదిగ్గిస్తున్నాం. మన సమాజ నిర్మాణంనుండి మనలను నిరోధించేశక్తి మన పరాన్నభుక్కులు. అట్టి వారిని చెవిపట్టుకొని బయటకుతరిమివేయాలి.

"మన సంపదలు ఇంకా పెరగాలని మనం కోరుకున్నాం. సోవియట్ పరిపాలనలో మన దేశం ఎంతో సాధించింది. కాని మనం ఇంకా సాధించవలసిందిఎంతో ఉంది. మన జీవన ప్రమాణం ఇంకా పెరగడానికి అట్టిక్షేత్రం దోహదంచేస్తుంది." అని కృశ్చేవ్ అన్నారు.

పోలీసులు సేకరించే అబద్ధపు సాక్ష్యాలు

హైద్రాబాద్‌లో ప్రారంభమైన గోష్ఠిలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ విమర్శ

హైద్రాబాద్, జూన్ 26

ప్రాసిక్యూషన్ అధికారులు తాము మోపే ప్రతికేసులోను శిక్షపడి తీరాలని అనుకోవడం చాలా పొరపాటని, ఏదో విధంగా శిక్షపడి తీరాలని బయలుదేరడం వలన అబద్ధపు సాక్ష్యాల సేకరణకు సిగ్గుచేటైన పద్ధతులు అవలంబించవలసి వస్తున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడిక్కడ విమర్శించారు.

క్రిమినల్ చట్టాల పరిపాలనపై పదిరోజులపాటు జరుగనున్న అఖిల భారత గోష్ఠికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సచార్ పై విధంగా అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

"ఇండియన్ పీనల్ కోడ్ ఆధారంగా మనదేశంలో గత పందసంవత్సరాలుగా నేరవిచారణ జరుగుతూంది. నేర విచారణలో వచ్చిన మార్పుల పద్ధతులు దృష్ట్యా ఇప్పుడు జరుగవలసిన మార్పులు ఏమిటో పరిశీలించవలసి ఉంది.

నేర నిరోధన, నేర విచారణ సంస్థలు, న్యాయ స్థానాల స్వతంత్ర ప్రతిపత్తి, న్యాయవాదుల పాత్ర, న్యాయ పరిపాలనకు అడ్డంకులుగా ఉన్న సామాజికశక్తులు మున్నగు అంశాలపై ఈ గోష్ఠిలో చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను.

ప్రజల మన్ననపొందాలంటే నేర పరిశోధన న్యాయవిచారణ అధికారులు అనేక కొత్తవిషయాలను నేర్చుకోవాలి. అనేక పాతవిషయాలను మరచిపోవాలి. ప్రతి కేసులోను శిక్షపడి తీరాలని అనుకోవడం పూర్తిగా పొరపాటైన విషయం. ఏదోవిధంగా శిక్ష విధింపజేయాలన్న ఆతురత వలన నిర్దోషులే బలైన అబద్ధపు సాక్ష్య సేకరణకు దిగవలసి వస్తున్నది.

నేరస్తుడు శిక్ష లేకుండా పోయినా మంచిదే కాని, నేరారోపణపై అబద్ధపు సాక్ష్యం సంపాదించడానికి విపరీతంగా వ్యయం చేయడం నేను అంగీకరించను. ఈ విధంగా చేయడం వలన ఉద్యోగ న్యాయ, నిజాయితీ కూడా నాశనమవుతాయి.

న్యాయశాఖలలో పని చేస్తున్న వారెవ్వరూ ఉద్యోగవిరమణానంతరం తిరిగి ప్రభుత్వ సంబంధమైన ఉద్యోగాలలో చేరకుండా ఉండటం న్యాయశాఖ ప్రతిష్ఠకు గౌరవ సంప్రదాయాలకు అనుగుణ్యమైనది.

ప్రజాస్వామ్యానికి నిజాయితీ, సరళత, స్వాతంత్ర్యం కల్గిన న్యాయశాఖే శ్రీరామరక్ష.

నేను పంజాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడొక కంట్రాక్టుదారునికి బిల్లులను వెంటనే ప్రభుత్వంచే చెల్లింప జేయాలని, లేనిపక్షంలో హైకోర్టులో దావా వేస్తానని నాకు నోటీసు యిచ్చారు. దీనినిబట్టి హైకోర్టుమీద ఆయనకు ఎంత విశ్వాసం ఉన్నదో బోధపడుతుంది. ఇటువంటి విశ్వాసమే కొనసాగాలి."

వింబుల్డన్ టెన్నిస్

తొలిరౌండ్‌లో కృష్ణన్, ప్రేంజిత్‌లాల్ గెలుపు

లండన్, జూన్ 26

నేడు ప్రారంభమైన 75 వ వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల మొదటి రౌండ్‌లో భారత దేశపు ఆటగాళ్లు రామనాథన్ కృష్ణన్, ప్రేంజిత్‌లాల్ గెలిచారు. అమెరికా ఆటగాడు అల్బర్ట్ ఆర్బీ 6-4, 6-2, 6-1 గేములతో ఓడిపోయారు.

ఆస్ట్రేలియాకు చెందిన రాయ్ ఎమర్సన్ పశ్చిమజర్మనీకు 6-2, 6-1 6-8 గేములతో ఓడించాడు.

కృష్ణన్ ఫ్రాన్స్‌కు చెందిన జాక్రేను ఓడించి రెండవ రౌండులో ప్రవేశించారు. ప్రేంజిత్‌లాల్ బ్రిటిషు ఆటగాడు లారాలోనిని 15-18, 6-1 6-0 గేములతో ఓడించారు.

ఇటలీ ఆటగాడు అల్బర్ట్ ఆర్బీ 6-4, 6-2, 6-1 గేములతో ఓడించాడు. ఆస్ట్రేలియాకు చెందిన రాయ్ ఎమర్సన్ పశ్చిమజర్మనీకు 6-2, 6-1 6-8 గేములతో ఓడించాడు.

లీడోర్‌లోని నిన్న కనుల్లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు.

సెల్లర్స్‌కు మంచి అవకాశము

డైరెక్టుగా కంపెనీకే వ్రాయండి

అడ్రస్సు: సెక్రటరి
తె. సి. ధార్లీస్‌ఫండ్, బరహంపూర్, గంజాం, ఒరిస్సా.
25 పుస్తకములు అనగా 350 టిక్కెట్లు రు 225 లు.
యీ రేట్లు ప్రకారం, డిస్ట్రిబ్యూటింగ్ నెం 299 రు మీద పుస్తకములు తెప్పించుకున్నవారికి డ్రా అయినతరువాత, మేము స్పెషల్ బోనస్ యిచ్చెదము.
స్పెషల్ డిస్ట్రిబ్యూటర్. నెం 299 రు జి. యల్ నారాయణరావు, బ్రాడీపేట, గుంటూరు - 2

JUST ARRIVED

A Moscow Publication

"Soviet Man In Space"

With 16 Beautiful Photographs

94 Pages Price 0-25 n. p.

Postage { Book Post 0-17 n. p. / Regd. Post 0-67 n p. Extra

Available at:
VISALAANDHRA PUBLISHING HOUSE
VIJAYAWADA-2

కావలెను

తుని పురపాలక ఫ్యాక్టరీలో పని చేయుటకు 10 తో 8 సంవత్సరములు తర్కర్లుగాను, షేడ్లుగాను, పెద్ద యంత్రములకు పాములలో పనిచేసి అనుభవము గడించిన నేర్పరులైన వారి కవసరమైనారు. దరఖాస్తులలో జీతం ఎంత కావలసియున్నదీ ఉదహరించుతూ యోగ్యత పత్రములు కాపీలతో దరఖాస్తులు 10-7-61 తేదీ లోపుగా పంపించవలెను.

సింగర పరంధామరాజు,
జనరల్ మేనేజరు,
ది కాండవా కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ యిండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, తుని,
తూర్పుగోదావరిజిల్లా, 28-6-61

మనదేశంలో నూనె త్రవ్వకం కార్యక్రమం

విదేశ కంట్రాక్టర్లకు అప్పజెప్పే సూచన

న్యూఢిల్లీ, జూన్ 26

దేశమందు లభ్యంకాగలదని భావించబడుతున్న కలలోనూ కదిలరాని క్షేత్రప్రదేశాల్లోనూ వెంటనే త్రవ్వకం ప్రారంభించాలని నూనె, ఖనిజ వాయువు కమిషన్ నిర్ణయించింది.

ఈ త్రవ్వకం, పరిశోధనా కార్యక్రమాలను కొందరికారిగా కంట్రాక్టర్లకు అప్పగించడానికి నిశ్చయించుకొన్నారు. భారతదేశంలో అలాంటి కాంట్రాక్టర్లు లేకపోవడం విదేశ కాంట్రాక్టర్లను ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరవలసిరావు.

లండన్ ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున చమురుకోసం పరిశోధనను చేయ తలపెట్టారు.

ఇంత మనదేశంలో నూనె పరిశ్రమ ప్రారంభమైనది గాబట్టి ఈ పరిశ్రమకు సంబంధించిన వివిధ విషయాలను వివిధ శాఖలనుండి తెలుసుకొనినట్లయితే పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం జరుగుతోంది.

ప్రయివేటు కంపెనీ ప్రతినిధులు, నూనె, ఖనిజవాయువు కమిషన్ నిపుణులు, ట్రేడ్‌యూనియన్ సంఘాలవారు ఒక ప్రతినిధివర్గం త్వరలో సోవియట్ యూనియన్, జపాన్, పోలెండ్‌లను సందర్శించబోతున్నది. ఈ ప్రతినిధివర్గాన్ని జాతీయ ఉత్పత్తి సమితి పంపించుతోంది. పశ్చిమ యింగునుండి మార్కెటింగ్ పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాలను ఈ ప్రతినిధివర్గం అధ్యయనం చేస్తుంది.

అనేక విషయాల్లో సోవియట్ యూనియన్‌లోని నూనె పరిశ్రమకు భారతదేశ నూనె పరిశ్రమకు పోలికలున్నాయి. అందువలన సోవియట్ యూనియన్‌లో ఈ పరిశ్రమకు సంబంధించిన విషయాలన్నింటినీ అధ్యయనం చెయ్యడం మన దేశానికెంతో ఉపయోగకరం. భారతదేశంలో వలెనే సోవియట్ యూనియన్‌లో కూడా ఉన్నత శ్రేణికి చెందిన నూనె, నాణ్యతపు సూచికల్ల లభ్యత వుంటుంది. అలాగే రెండు దేశాల్లో కూడా విశాలమైన ప్రాంతాలకు నూనె రవాణా చేయవలసి వుంటుంది.

ఈ ప్రతినిధివర్గం సోవియట్ యూనియన్‌లో 45 రోజులు, జపాన్ పోలెండ్‌లో 10 రోజులు గడుపుతుంది.

గుంటూరులో అగ్ని ప్రమాదం

గుంటూరు, జూన్ 26

గుంటూరు అరండల్‌పేటకు దేరవున్న లాంగరాబీదులో నిన్నరాత్రి అగ్ని ప్రమాదంకల్ల 55 పూరిగుడిసెలు దగ్ధమైపోయినవి.

ఈ విషయమును గురించి యీరోజున ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, శ్రీమతి పరోపకారి (జిల్లా పరిషత్ సభ్యురాలు)గార్లు జాయింటు కలెక్టరును కలుసుకొని, అగ్నిబాధితులకు సహాయం చేయవలసిన అవసరాన్ని గురించి చెప్పారు.

ఆయన సానుభూతితో పరిశీలిస్తానని వాగ్దానంచేశారు. (వి. వి)

ఆస్థానకవికి గుంటూరులో స్వాగతం

గుంటూరు, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవి, సంస్కృతిసామ్రాట్ శ్రీ కాళీకృష్ణమాచార్యులవారు యీరోజు ఉదయం ప్రప్రథమంగా గుంటూరు తిరిగివచ్చిన సందర్భంలో రైల్వేస్టేషన్‌వద్ద ఆయనకు ఘన స్వాగత, సన్మానాలు జరిగాయి.

రేవదనంతో పురప్రముఖులు స్వాగతమిచ్చి, సన్మానాయి మేళంతో వూరేగిస్తూ, వారింటికి తీసుకొని వెళ్ళారు.

వారు బదరీ, హరిద్వార్ మొదలైన క్షేత్రములను దర్శించివచ్చారు. (వి.వి)

ఉత్తర వియత్నామ్ ప్రధానికి మాస్కోలో సుస్వాగతం

లండన్, జూన్ 26

వియత్నామ్ ప్రజా రిపబ్లిక్ (ఉత్తర వియత్నామ్) ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ ఈ వేళ విమానంలో మాస్కో చేరారని మాస్కో రేడియో ప్రకటించింది. ఆయనవెంట ఉత్తరవియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధివర్గంకూడా వచ్చింది.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ మొదలయిన ప్రముఖులు వారికి ఘనమైన స్వాగత మిచ్చారు.

ఈ స్వాగత వార్తలనూ, దృశ్యాలను మాస్కో రేడియో, టెలివిజన్, కేంద్రాలు ప్రసారం చేశాయి.

వినుకొండ తాలూకాలో శ్రీ చంద్రరాజేశ్వరరావు పర్యటన కార్యక్రమం

వినుకొండ, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ చంద్రరాజేశ్వరరావుగారు ఈనెల 29, 30 తేదీల్లో గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో పర్యటించనున్నారు.

29 వ తేదీ రాత్రి పిట్టంబండ బహిరంగసభలో శ్రీ రాజేశ్వరరావుగారు ప్రసంగిస్తారు.

30 వ తేదీన వినుకొండ అనుబంధాలలో జరిగే తాలూకా పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. సమావేశం ఉదయం ఎనిమిది గంటలకే ప్రారంభమవుతుంది.

విజయవాడలో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ అరవ మహాసభ, రాజమండ్రిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ తొమ్మిదవ మహాసభలు చేసిన తీర్మానాలను శ్రీరాజేశ్వరరావుగారు వివరిస్తారు.

తాలూకాసభ్యులు, సానుభూతిపరులు 29వ తేదీ సాయంత్రానికే వినుకొండ చేరుకొని సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా వినుకొండ, ఈపూరు బ్రాంచుల కమ్యూనిస్టు కమిటీలు కోరుతున్నాయి.

Union Bank of India Limited
(ESTD: 1919)
ది యూనియన్ బ్యాంక్ ఆఫ ఇండియా లిమిటెడ్
స్థాపితం: 1919
బ్రాంచి ఆఫీసు: లాంగోపాల్ పేట్, విజయవాడ-1.
సంవత్సరమునకు 3 % వడ్డీమీద
సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్
1 నుండి 5 సంవత్సరముల ఫిక్సెడ్ డిపాజిట్లు
సంవత్సరమునకు 4% నుండి 5% నులభమైన వడ్డీతో
యస్. వి. యస్. వరిమన్ - జనరల్ మేనేజర్.



...సర్వదా మీ పనులు నిర్వహించుటకు

పొర్వకు పల్లంలో మడుగు కాల్వం కొరకు గోడలు తవ్వాలన్నా, పెద్ద పంటకాలువ పూడికలు తీయాలన్నా వరద నీటిని తొలగించాలన్నా, బురద నీటిని తోడుట ఎంతో కష్టమైనా తుంటే. ఇప్పుడు కిర్లోస్కర్ సెల్ఫ్ ప్రైమింగ్ పంపులు ఆ పనులను నిర్వహించుటకు సదా సిద్ధంగా వున్నవి. ఇప్పుడు బురద నీరు తోడుట నిమిషం మీద పని

కిర్లోస్కర్

సెల్ఫ్ ప్రైమింగ్ పంపు

కిర్లోస్కర్ బ్రదర్స్ లి.
కిర్లోస్కర్ వాడి, జిల్లా: సాంగ్లి

బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్., 338/2 & 3, శాస్త్రిపురరోడ్, సికింద్రాబాద్ (ఆ. ప్ర.)

కేరళలో ప్ర. సో తిరుగుబాటుదార్లు

అధికార పార్టీతో తెగతెంపులకు నిర్ణయం

ఎర్నాకులం, జూన్ 25

శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వానగల కేరళ తిరుగుబాటు ప్రజా సోషలిస్టు పార్టీ శాఖ్యంలో కొనసాగిన్నా నాయకత్వానగల అధికార ప్రజా సోషలిస్టు పార్టీతో అన్ని సంబంధాలను త్రెంచుకొని పోటీ ప్ర. సో. పార్టీగా వ్యవహరించడానికి నిర్ణయించింది.

ప్రజాసోషలిస్టు పార్టీనుండి తిరుగుబాటు నాయకులలో సుగ్గునిని బర్తరఫు చేసేందుకు పార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయించిన కారణంగా తమ భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకునేందుకు గతరాత్రి తిరుగుబాటు పి. ఎస్ పి. సమావేశమైంది.

కేరళలో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పార్టీని నెలకొల్పాలని వారి సమావేశంలో నిర్ణయించారు.

"ఖాతర్ చేయం"

—అశోకమెహతా

మద్రాసు, జూన్ 26

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా తమిళనాడులో పర్యటించి నేడు మద్రాసు వచ్చారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వాన కేరళలో తిరుగుబాటు దార్లు ఆ రాష్ట్రంలో పోటీ ప్రజాసోషలిస్టు పార్టీని నిర్మించుకొన్నారన్న వార్తను శ్రీ మెహతా దృష్టికి తేగా "తిరుగుబాటు దార్లనుగురించి మేము ఖాతరు చెయ్యం" అని అన్నారు.

ఆస్ట్రేలియా వాణిజ్య ప్రదర్శన నౌక

బొంబాయి, జూన్ 26

వాణిజ్యప్రదర్శనంతో కూడిన ఆస్ట్రేలియా నౌక 'స్ట్రేయిడీ కాంబా' బొంబాయిచేరింది. ఈ ప్రదర్శనానికి కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కనుంగో నేడు లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి చాలా మంది వ్యాపారస్థులు, భారతీయోద్యోగులు, విదేశ వార్తా ప్రతినిధి వర్గాల వారు హాజరయ్యారు.

వసూలు చేసుకొంటున్నమాట వాస్తవమేనా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. ఎస్. శ్రీనివాసన్ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ "అవును" అని అంగీకరించారు.

ఈ విధంగా విరాళాలను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన ఎనిమిది స్కూళ్ళ పేర్లను ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఈ స్కూళ్లపై కలెక్టర్ చర్యలు తీసుకుంటారా? అని అడిగిన ప్రశ్నకు శ్రీ కామరాజ్ సమాధానం చెబుతూ, అందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రైవేటు స్కూళ్లలో విరాళాల వసూలు

కేరళ శాసనసభ ప్రశ్నోత్తరాలు

తిరువనంతపురం, జూన్ 26

ప్రైవేటు స్కూళ్లలో పిల్లలనుచేర్చుకోడానికి విరాళాల పేరిట డబ్బు

కేరళ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు

ఇతరపార్టీలతో ఒప్పందాలకు కాంగ్రెస్ యత్నం

తిరువనంతపురం, జూన్ 26

కేరళ మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అనుసరించే ఎన్నికల విధానాన్ని నిర్ణయించడంలో సం కేరళ కాంగ్రెస్ కార్యవర్గ సభాధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలసంయుక్త సమావేశం జరిగింది. ఇతరపార్టీల వారితో ఎటువంటి ఒప్పందాలు కుదుర్చుకోవాలన్న విషయాన్ని పరిశీలించడంకోసం సమావేశపు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. జాతీయ సమైక్యత గురించి ఎ. ఐ. సి. సి. పంపిన తీర్మానాన్ని అనుసరించి ఇతర పార్టీలతో ఒప్పందాల గురించి చర్చిస్తారట.

ప్రైవేటు స్కూళ్లలో విరాళాల వసూలు

కేరళ శాసనసభ ప్రశ్నోత్తరాలు

తిరువనంతపురం, జూన్ 26

ప్రైవేటు స్కూళ్లలో పిల్లలనుచేర్చుకోడానికి విరాళాల పేరిట డబ్బు

తెండరు నోటీసు

కాకినాడ మునిసిపాలిటీ

1961 – 62 సంవత్సరానికి పట్టు తీసిన కట్టెలు, గుర్రపుడెక్క, అగ్గిపెట్టెలు, మరియు చేపగ్రాళ్ళు, కర్రీ హౌస్ షెడ్‌లో సప్లయి చేయుటకు సీలు టెండర్లు యీ దిగువ సంతకముదారుచే మునిసిపల్ ఆఫీసులో 18-7-1961 తేదీ సాయంత్రం 4-00 గంటల వరకు తీసుకొనబడును. గం॥ 4-30 లకు టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు, షెడ్యూళ్లు ఒక్కొక్కటి రు. 1/- చొప్పున చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసునుండి ఆఫీసువేళలలో పొందవచ్చును.

కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు కాకినాడ.
28-6-1961.

తెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, పుంగళ్లు గ్రామపంచాయతీ రోడ్రియాలోని ఈ దిగువ సదహరించిన పనులు చేయుటకు ది 1-7-61 న సాయంత్రం 5-గంటలోపల టెండర్లు దాఖలు చేయవలయును. గదను తేదీన 4-30 గంటలకు టెండర్లు తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పని దినాలలో తెలుసుకొనవచ్చును.

పని వివరములు:

1. మెయిన్ బజారులో డ్రైనేజి పైపులు వేయుట. ఎస్టిమేటు మొత్తము రు. 1280/- చెల్లించవలసిన డిపాజిటు రు. 64/-

2. మెయిన్ బజారు రోడ్డునకు డ్రాయిట్టుట. ఎస్టిమేటు మొత్తము రు. 460/- చెల్లించవలసిన డిపాజిటు రు. 23/-

3. దేవరకొండ వారి బజారులో 6 డ్రాయిలు కట్టుట. ఎస్టిమేటు మొత్తము రు. 580/- చెల్లించవలసిన డిపాజిటు రు. 26/-

ప్రెసిడెంటు
పుంగళ్లు పంచాయతీ,
గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా.